
quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే
QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 194 | శుక్రవారం, ఏప్రిల్ 05 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.
వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
www.quicktodaynews.com క్విక్ టుడే తెలుగు దినపత్రిక



## తెలంగాణలో మండుతున్న ఎండలు

**హైదరాబాద్,(క్విక్ టుడే )** తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. దీనికితోడు వడగాలుల వీస్తున్నాయి. ప్రజలు యటకు రావాలంటేనే జంకుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు చేరాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఎండలకు తోడు వడగాలులు సైతం వీస్తుండడంతో జనం అల్లాడుతున్నారు. గురువారం అత్యధికంగా నల్గొండ జిల్లాలో నిడమనూరులో 43.5 డిగ్రీలకు ఉష్ణోగ్రత రికార్డయ్యింది. తీక్య తండా (నల్గొండ)లో 43.4, ధరూర్ 43.4, పెబ్బేరు (వనపర్తి) 43.3, నాంపల్లె (నల్గొండ) 43.2, కోరట్‌పల్లి (నిజామాబాద్) 43.1, బుగ్గబావి గూడ (నల్గొండ) 43.1, తిరుమలగిరి (నల్గొండ) 43.1, తెలిదేవరపల్లె (నల్గొండ) 43, వడ్డేపల్లి (జోగులాంబ) 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ పేర్కొంది.



## జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,(క్విక్ టుడే )** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవ న్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయ ంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను సీఎం రేవంత్ స్మరించుకున్నారు. అత్యంత పేదరికంలో జన్మించిన జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని పేర్కొన్నారు. జాతీయో ద్యమం లో పాల్గొన్న ఆయన రాజ్యాంగ పరిషత్ సభ్యునిగానూ సేవలందించారని, స్వాతంత్ర్యాన ంతరం తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు.

## మద్యం కేసులో కవితే అసలు
# సూత్రధారి

**అవినీతి కేసుల్లో ఆడవారికి బెయిల్ ఇవ్వరాదు - అప్రూవర్‌కు బెదిరింపులు..ఆధారాలు ధ్వంసం**
**- కవితపై కోర్టులో ఇడి వాదనలు - సోమవారానికి తీర్పును వాయిదా వేసిన కోర్టు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్4: (క్విక్ టుడే )** దిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై రౌజ్ అవెన్యూ కోర్టులో వాదనలు ముగిశాయి. ఈడీ దాఖలు చేసిన కౌంటరుపై కవిత తరఫు న్యాయ వాదులు రిజాయిండర్ దాఖలు చేశారు. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కవిత తరఫున మధ్యంతర బెయిల్ పిటిష న్‌పై సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్షులను ప్రభావితం చేస్తారని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. కవితకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయి. దిల్లీ మద్యం కుంభకోణానికి కవితే ప్రణాళిక రచించారు. ఆమె తన ఫోన్ డేటాను డిలీట్ చేశారు. దర్యాప్తులో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. పది ఫోన్లు ఇచ్చినా అన్నీ ఫార్మాట్ చేసే ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన తర్వాత 4 ఫోన్లను కవిత ఫార్మాట్ చేశారు. నిందితులు వందల డిజిటల్ డివైజ్‌లను ధ్వంసం చేశారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని కవిత బెదిరించారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దని బెదిరించారు. ఆమె చిన్న కుమారుడు ఒంటరి కాదు. సోదరుడు, కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నారు. కుమారుడి పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ అడిగారు. కొన్ని పరీక్షలు ఇప్పటికే పూర్తయ్యాయి అని ఈడీ తెలిపింది. వాదనల అనంతరం రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వు చేసింది. సోమవారం తీర్పు వెలువరిం చనున్నట్టు న్యాయమూర్తి తెలిపారు. ఏప్రిల్ 20న రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు వింటామని కోర్టు తెలిపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఎమ్మెల్సీ కవిత అని ఆరోపించారు. కుమారుడికి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఒక పిటిషన్, మధ్యంతర బెయిల్‌పై ఒక పిటిషన్‌పై విదానలు వినిపిస్తున్నారు అభిషేక్ మను సింఘ్వి. బెయిల్ పిటిషన్‌పై వాదనల

మిగతా 4లో...

## అసలు కథ ముందుంది

**- గత 10 ఏళ్లు కేవలం ట్రైలర్ మాత్రమే**
**- బీహార్ ప్రచార ర్యాలీలో ప్రధాని నరేంద్రమోడీ**



**జముయ్,(క్విక్ టుడే )** గత పదేళ్ల కాలంలో కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేసిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మూడో సారి గెలిచిన తర్వాత అసలైన అభివృద్ధి చేసి చూపిస్తామని, హామీలను నెరవేరుస్తామని ఆయన అన్నారు. గురువారం బీహార్ రాష్ట్రంలోని జముయ్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ప్రధాని ప్రసంగించారు. బీజేపీ, ఎన్డీయేలకు అనుకూల పవనాలు బీహార్‌లో మాత్రమే కాదని, దేశంలో మారుమూల అంతా వినిపిస్తున్నాయని ప్రధాని చెప్పారు. గత 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే అని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని ఆయన చెప్పారు.ప్రతిపక్ష ఇండియా కూటమిపై విమర్శలు గుప్పిస్తూ..

మిగతా 4లో...



## రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

**న్యూఢిల్లీ,(క్విక్ టుడే )** రాజ్యసభ సభ్యురాలిగా సోనియా గాంధీ ప్రమాణం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌కడ ప్రమాణం చేయించారు. ఇన్నాళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నారు.

మిగతా 4లో...




## తెలంగాణ భవన్‌కు వాస్తు దోషం

**- మార్పులు చేర్పులు చేస్తున్న పార్టీ**

వివరాలు 4లో

## ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌కే సాధ్యం

**- తెలంగాణలో 12 నుంచి 14 సీట్లు గెలవబోతున్నాం**
**- తుక్కుగూడ నుంచే కాంగ్రెస్ సమరశంఖం పూరిస్తాం**
**- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**




**రంగారెడ్డి,ఏప్రిల్4 : (క్విక్ టుడే )** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్కు కాంగ్రెస్ మాత్రమేనని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అవాస్తవాలు మాట్లాడే బీఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదని ఎద్దేవా చేశారు. 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ నాయకులు గత పాపాలకు బాధ్యత లేదంటే ఎలా అని నిలదీశారు. దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ వ్యవస్థను కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని ధ్వజ మెత్తారు. తుక్కుగూడలోని ' జన గర్జన' సభ ఏర్పాట్లను గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడు తూ.. కదం తొక్కుదాం.. కాంగ్రెస్ తడాఖా దేశానికి చాటుదామని పిలుపునిచ్చారు. తుక్కు గూడ ' జనగర్జన' సభ ఈ దేశానికి దిశానిర్దేశం చేయ నుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోను తుక్కుగూడ సభ నుంచే ఏఐసీసీ నాయకత్వం ప్రకటించనుందని తెలిపారు. వ్యక్తిగత కుటుం బ జీవితాలు, వ్యాపారాలు, అధికారులు, జడ్జీలు ఏం మాట్లాడుకుంటున్నారో నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ నేతలు తెలుసుకున్నారని విరుచుకుపడ్డారు. జూన్ మాసంలో వచ్చిన వర్షాలను

మిగతా 4లో...

## రాహుల్ ఆస్తుల విలువ 20కోట్లు

### సొంత ఇల్లు, వాహనం లేదని అఫిడవిట్



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే ) :** కాంగ్రెస్ సీనియర్ రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. బుధవారం ఆయన నామినేషన్‌తో పాటు ఆఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ దాఖలు చేశారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ.20 కోట్లు. సొంత వాహ నం,ప్లాట్ లేవని ఆ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఈ రూ.20 కోట్లలో చరాస్తులు రూ.9.24 కోట్లు. ఇందు లో రూ.55 వేల నగదు, రూ.26.

మిగతా 4లో...

## నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

**- కాంగ్రెస్ రాకతో చీకట్లు అలముకున్నాయి**
**- వెంటనే ఆదుకునే ఏర్పాట్లు చేయాలి**
**- సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ**



**హైదరాబాద్,(క్విక్ టుడే )** నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపి ంచారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా గురువా రం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తరు వాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తెలంగాణలో ఏర్పడిందని అన్నారు. నేతన్నల బతుకులు ఆగం అయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని, నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్డర్లు అపేసిందని మండిపడ్డారు. గతంలో మాదిరిగా నేతన్నలకు చేతినిండా అర్డర్లు వేంటనే ఇవ్వాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను

మిగతా 4లో...

# ప్రమాదంలో గాయపడిన సైదులుకు న్యాయం చేయాలి


## పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించిన గ్రామస్తులు





**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని పాచిల్ల గ్రామంలో నిన్న జరిగిన రోడ్డు పదంలో తీవ్రంగా గాయపడిన ఎలగందుల సైదులుకు న్యాయం చేయాలని ఎలగందుల సైదులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు గుండాల మోత్కూరు ప్రధాన రహదారిపై పాచిల్ల గ్రామానికి చెందిన సైదులు గొర్రెల కాపరి పై నిన్న లారీ దూసుకుపోవడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు సైదులు కుడికాలు తొలగించినట్లు ప్రస్తుతము సైదులు ఆరోగ్యము సీరియస్ గానే ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు సైదులు కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు పోలీస్ సిబ్బంది కుటుంబాన్ని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు అక్కడి నుండి వెళ్లారు.

# మాదిగ జే.ఏ.సి భద్రాద్రి జిల్లా అధ్యక్షుడిగా గద్దల రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి క్విక్ టు డే న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వం చ వం డ లం, ద ం తె ల బో ర, యస్.సి.కాల నీకి చెందిన గద్దల రమేష్ కు గురువారం హైదరాబాద్ లో మాదిగ జే.ఏ.సి. వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా పిడమర్తి రవి చేతుల మీదుగా మాదిగ జే.ఏ.సి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రం అందజేశారు. మాదిగ జే.ఏ.సి.సంఘ బలోపేతానికి కృషి చేయాలని,క్రమశిక్షణతో జిల్లాలోని అన్ని కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ మాదిగల పక్షాన ప్రశ్నించే ప్రజా గొంతుకనై మాదిగ జాతి కోసం పోరాడుతానని అన్నారు. నా మీద నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన పిడమర్తి రవి కి, రాష్ట్ర బాధ్యులు రాష్ట్ర కన్వీనర్ వినాయకరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దేల తిరుమలరావు, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# యుటిఎఫ్ నల్గొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నల్లగొండ. ఏప్రిల్ 4. (క్విక్ టుడే ) :**
నల్లగొండ జిల్లా కమిటీ కార్యాలయంలో యుటిఎఫ్ నల్గొండ డివిజన్ ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో మౌలానా వాహిద్ సాబ్, ఖాదర్ సాబ్, యూసఫ్ అలీ, ఆఫీస్ అన్సారి, రఫిక్ సాబ్, హజిం, హమీద్, %ఖాఖఖీ% నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, నలపరాజు వెంకన్న, మురలయ్య, పగిళ్ళ సైదులు మరియు వివిధ మండలాల బాధ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వ్యక్తి గత విమర్శలకు దిగితే చట్టప్రకారం చర్యలు

## నల్లగొండ జిల్లా ఎస్పీ చందాన దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4. (క్విక్ టుడే ) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం రాజకీయ పార్టీల నాయకులు సభలు,ర్యాలీలు నిర్వహించే సమయంలో సాధా రణ ప్రజలకి ట్రాఫిక్ అంతరాయం, వ్యక్తిగత విమర్శలు చేయకూడని జిల్లా ఎస్పీ చందన దీప్తి తెలిపారు. రాజకీయ పార్టీ తరుపున మీటింగులు గానీ ర్యాలీలు గానీ నిర్వహించే సమయంలో రాజకీయ పాలన పరమైన అంశాలు పై మాత్రమే విమర్శించాలి గానీ ఇతర పార్టీల ప్రత్యర్థుల వ్యక్తి గత జీవితానికి సబందించిన అంశాలు మాట్లాడరాదు అన్నారు . ఇతర రాజకీయ పార్టీలు నిర్వహించే బహిరంగ సభలు లేదా ఊరేగింపులో ఎలాంటి ఆటంకాలు సృష్టించరాదు అన్నారు. రాజకీయ సభలు సమావేశాలలో మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు గానీ కులాల, వర్గాల మధ్య ద్వేషాలను రేకెత్తించే విధంగా మాట్లాడరాదు అన్నారు. అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఏ పార్టీ తరపున వాహనానికి అనుమతి తీసుకుంటారో అదే పార్టీకి ప్రచార నిమిత్తం వాడవలను అన్నారు. పై నిబంధనలు ఉల్లంఘిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘున క్రింద ఇతర కేసులు నమోదు చేయబడతాయి అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుత్తా



**నల్లగొండ. ఏప్రిల్ 4. ( క్విక్ టుడే ) :**
హైదరాబాద్ శంషాబాద్ కాశిష్ ప్యాలెస్ లో జరిగిన నల్గొండ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు కుమార్తె జయశ్రీ- అనిల్ వివాహా కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరైనారు,నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

# నల్లగొండలో బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు ఖాయం

## బీజేపీ యువమోర్చా జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి శాంతి స్వరూప్




**నల్లగొండ, జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4, (క్విక్ టుడే) :**
నల్లగొండ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు ఖాయమని, సైదిరెడ్డిని గెలిపించి నల్గొండ ప్రజలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి బహుమతిగా ఇవ్వాలని బీజేపీ యువ మోర్చ జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి శాంతి స్వరూప్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కొరకు తీసుకునే చారిత్రాత్మకమైన నిర్ణయాలకు యువత ముగ్దులై దేశ అభివృద్ధి లో మేము సైతం దేశ ప్రధానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారన్నారు. యువతే దేశానికి వెన్నెముక, బావి భవిష్యత్ అనే రీతిలో ప్రధాని మోడీ కూడా యువత సంక్షేమం కోసం అనేక నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో నల్గొండ జిల్లాను కాషాయమయం చేయడమే లక్ష్యంగా మా యువత పనిచేస్తుందని చెప్పారు. తనకు జిల్లా యువ మోర్చ జిల్లా కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు బి జె పి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి , యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో యువ మోర్చా జిల్లా కార్యదర్శి నందిపాటి శ్రీకాంత్ , ఐటీ సెల్ కన్వీనర్ చేరుకుపల్లి సాయి కుమార్, అసెంబ్లీ కన్వీనర్ లోహిత్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు చిట్యాల గోపిరెడ్డి పాల్గొన్నారు.

PLOTS FOR SALE
JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE
INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## అద్దంకి దయాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి రవి




**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నగారి పుట్టినరోజు సందర్భంగా నమ్మికల్ లో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గారు. ఈ కార్యక్రమం లో కవిడె కుమార్, ముదిగొండ రమేష్, మహ్మద్ మజర్,జోగు సోమయ్య, నూరందు సతీష్,శ్రీనివాస్ కురుమ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉప్పల్ స్టేడియం పరిసర ప్రాంతాలలో ఓటరు అవగాహన




హైదరాబాదు ఉప్పల్ స్టేడియం నందు గురువారం జరిగే ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులకు మరియు ఓటర్లకు అవగాహన కల్పించే క్రమంలో ఉప్పల్ స్టేడియం పరిసర ప్రాంతాలలో ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా విచ్చేయుచున్న సందర్శకులకు ఓటు పై అవగాహన కలిగిస్తూ ప్రతి ఒక్కరు ఓటు వేయాలి., నా ఓటు నా దేశం కోసం. ఎన్నికల పర్వం–దేశానికి గర్వం. మరియు ప్రతి ఒక్కరూ ఓటును ఆయుధంగా మలుచుకుని అధిక సంఖ్యలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని , అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సాంబశివరావు డిపిఆర్ఓ, అరుంధతి డిపిఎం , యాదయ్య %ంజవవజూ% సిబ్బంది వెంకట్, %ంతీఖఋఋఅ% తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల సమైక్య ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రముల ను తాసిల్దార్ జలకుమారి ఎంపీడీవో దేవిక లు అంబాల నూనెగూడెం కొమ్మాయిపల్లి వెల్మజాల బండ కొత్తపెల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారం బించి మాట్లాడుతూ ఈ సీజన్లో వరి ధాన్య కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందడానికి రైతులు తాలు మట్టి లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని అన్నారు కార్యక్రమం లో ఏ పి ఎం అంజయ్య ఏఈఓ సిసిలు సంఘ బంధం సభ్యులు రైతు లు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వాహణలో పోలింగ్ ఆఫీసర్ల శిక్షణ తరగతులు



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగరి జిల్లా గుండాల ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణలో పోలింగ్ ఆఫీసర్ల బాధ్యత కీలకమని జిల్లా ఎన్నికల శిక్షణ పరిశీలకుడు పెసరు లింగారెడ్డి అన్నారు గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓ పి ఓ లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలు పరిశీలించి మాట్లాడుతూ సిబ్బంది ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను పాటిస్తూ విధి నిర్వహణ చేసి విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. శిక్షణ కార్యక్రమం లో తహశీల్దార్ జల కుమారి ,మాస్టర్ ట్రైనర్స్. సంజీవరెడ్డి, తిరుపతి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వెంకటేశ్వర్లు, నరేష్, జూనియర్ అసిస్టెంట్ నరేష్ ,సి ఆర్ పి దేవన బోయిన లింగయ్య., ఎం ఐ ఎస్ నరేష్, శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కరెంటు కోతలతో కన్నీళ్లు పెట్టిస్తున్నారు

- చెన్నూరు పట్టణ కేంద్రంలో అనవసర కరెంటు కోతలు
- రాత్రింబవళ్ళు తేడా లేకుండా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్న అధికారులు
- అధికారుల తీరుపై మండిపడుతున్న స్థానికులు



**చెన్నూరు, ఏప్రిల్ 4, క్విక్ టుడే :** చెన్నూరు పట్టణ కేంద్రంగా కరెంటు కోతలతో ప్రజలను కన్నీళ్లు అధికారులు పెట్టిస్తున్నారు అవసరం లేనప్పటికీ రాత్రింబవళ్ళు తేడా లేకుండా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తూ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు వేసవి కాల నేపథ్యంలో ఓ పక్క ఎండలు మండిపోతుంటే సంబంధిత అధికారులు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తుండగా ప్రజలు అతలాకుతలం అవుతున్నారు రోజులో దాదాపు ఆరు గంటలు కరెంటు కోతలు విధిస్తున్నారని మధ్యరాత్రి కూడా కనికరం లేకుండా విద్యుత్తు సరఫరా నిలివేస్తున్నారని ఇదేంటని ప్రశ్నిస్తే పొంతన లేని సమాదానాలు చెప్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గత నాలుగు నెలలుగా ఇదే తంతు నడుస్తుండగా గత పది రోజులుగా పెరిగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు అనవసరంగా విద్యుత్తు సరఫరా నిలిపివేస్తే విధుల నుండి బహిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను హెచ్చరించినప్పటికీ ఆయన హెచ్చరికలను పెడచెవిన పెట్టి విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్న అధికారులపై స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ చర్యలకు పూనుకోవాలని స్థానికులు కోరుతున్నారు ఇప్పటికైనా అధికారులు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని తమ ధోరణి మార్చుకొని కరెంటు సరఫరాలో నిర్లక్ష్యం వహించవద్దని స్థానికులు సూచిస్తున్నారు.

# వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చూడాలి

**ప్రతి నీటి వనరును శుభ్రం చేయడంతో పాటు, క్లోరినేషన్ చేయాలి**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4. (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లాలోని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని నల్గొండ జిల్లా తాగు నీటి సరఫరా ప్రత్యేక అధికారిని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో జిల్లాలోని గ్రామీణ పట్టణ, ప్రాంతాలలో తగు నీటి సరఫరా పై మిషన్ భగీరథ, మున్సిపల్, ఇంజనీరింగ్,ఎంపీడీవో అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు వెళ్లాలని ,ఇంజనీరింగ్ అధికారులు,ఎం పి ఓ, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా తాగినీటి సమస్య ఉత్పన్నమైతే తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా అన్ని తాగు నీటి నీటి వనరులను శుభ్రం చేయించడంతోపాటు, తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని చెప్పారు.టాంకులు క్లోరినేట్ చేయాలని అన్నారు. అలాగే ఎక్కడైనా ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నట్లు ఉంటే శుభ్రంగా ఉన్న వాటిని వినియోగించాలని ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పురోగతిలో ఉన్న తాగునీటి పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, గ్రామాల వారిగా పనులను సమీక్షించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిని ఆయా నీటి శుద్ధి కేంద్రాలు, మండలాలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లవారీగా సమీక్ష నిర్వహించారు. తాగునీటికీ సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, ఒకవేళ ఎక్కడైనా తాగునీటి సమస్యలు వస్తే తక్షణమే పరిష్కరించే విధంగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 884 రెవెన్యూ గ్రామాలు, 1744 హాబిటేషన్లో తాగునీటిని సరఫరా చేస్తున్నామని ,మూడు లక్షల 78,000 ఇండ్లకు తాగునీటి సరఫరా చేస్తుండగా, పట్టణ ప్రాంతంలో ప్రతిరోజు 68 ఎం ఎల్ డి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. నల్గొండ పట్టణానికి సంబంధించి ఉదయ సముద్రంలో సరిపోయినంత తాగునీరు ఉందని చెప్పారు. ఇటీవలే అన్ని బోర్లను ఫ్లషింగ్ చేయించడం జరిగిందని, అన్ని గ్రామపంచాయతీలు ,మున్సిపాలిటీలలో మూగ జీవాల కోసం నీటి తోటలు ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టీ పూర్ణచందర్, ఆర్ అర్డబ్ల్యూఎస్ఎస్ ఈ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, డిపి ఓ మురళీ జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఇంజనీరింగ్ అధికారులు,ఎం పి డి వోలు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మహిళా రక్షణలో షి టీమ్ బృందాలు




**- సామాజిక మాధ్యమాల పట్ల జాగ్రత్తగా ఉండాలి**
**- మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు**
**- నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 4. (క్విక్ టుడే) :**

నల్లగొండ జిల్లా షి టీమ్ బృందాలు మహిళా రక్షణలో ముందుంటూ ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ రక్షణ కల్పిస్తుందని, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా యస్పి చందన దీప్తి తెలిపారు. జిల్లా పరిధిలో మార్చ్ నెలలో మొత్తం 12 ఫిర్యాదులకు రాగ వాటి విచారణ అనంతరం 09 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో షి టీమ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ మన్ననలు అందుకుంటున్నాయి నల్లగొండ షీ టీమ్స్ బృందాలు.. రక్షణ కల్పించే విషయంలోనే కాదు మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్దతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా పిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయి అన్నారు. సామాజిక మాధ్యమాల పట్ల జాగ్రత్తా వహించాలనిజిల్లా ఎస్పీ చందన దీప్తి కోరారు. సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫోటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ ఫోటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జ్రాగ్రత్తగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో ఫోటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని సూచించారు. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటిని ఎత్తవద్దని సూచిస్తున్నారు.మైనర్ బాలికలపై,మహిళలపై లైంగిక వేదిపులు జరుగుతున్నా మీరు మొదటగానే మాకు తెలియ పరిస్తే మీకు ఇబ్బంధి లేకుండా చూడగలము.మీరు చెప్పకుండా బయపడుతూ ఉంటే సమస్య పరిష్కారము కాదు ఇంకా ఎక్కువగా అవుతుంది కాబట్టి మీరు ఒక్క ఫోన్ కాల్ చేసి చెప్పగలరు అని తెలిపారు.



## వాటర్ ట్యాంకులను తనిఖీ చేయడంలో
# మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం

**నాగార్జునసాగర్ వాటర్ ట్యాంకులో కోతులు పడి చనిపోవడమే ఇందుకు నిదర్శనం**
**ఆ నీళ్లు తాగిన ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉంది**
**ప్రభుత్వం వెంటనే ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలి**
**సూర్యాపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి**





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4.(క్విక్ టుడే ) :** నాగార్జునసాగర్ లో వాటర్ ట్యాంకు లో కోతులు పడి చనిపోయిన వాటర్ తాగి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని. ప్రభుత్వం వెంటనే ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ జగదీశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారంనల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ లో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్ నుమాజీమంత్రి,, సూర్యాపేట ఎమ్మెల్యే గుంత కండ్లజగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగాజగదీష్ రెడ్డి మాట్లాడుతూమున్సిపాలిటీ శాఖలో నిర్లక్ష్యం అలుముకుంది... ప్రజలకు తాగునీటినందించే వాటర్ ట్యాంకులను నిత్యం తనిఖీ చేసే సమయం కూడా అధికారులకు లేదు అన్నారు. పాలన గాలికి వదిలేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు .తెలంగాణలో దోచుకుని ఢిల్లీకి ముడుపులు పంపేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ బిజీగా ఉంది అని విమర్శించారు . ఇప్పటికి గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారని,సాగునీటికి నీళ్లు అందించమంటే కూడా ప్రభుత్వానికి చేతకాలేదు .కేసీఆర్ బయటకి రాగానే నీళ్లను వదిలారు అన్నారు.ప్రత్యేక ప్రణాళిక తో తాగు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాగార్జునసాగర్ లో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంకు ను పరిశీలించిన వారిలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్, నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రాజకీయ ప్రకటనలకు అనుమతులను ఇవ్వాలి

**ఎంసిఎంసి, మీడియా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ**
**జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4. (క్విక్ టుడే) :**
లోక సభ ఎన్నికల సందర్భంగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎం సి ఎంసి) ద్వారా నిర్దేశించిన సమయంలో రాజకీయ ప్రకటనలకు అనుమతులను ఇవ్వాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. అంతేకాక ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందించాలని ఆదేశించారు. లోక సభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసిఎంసి, మీడియా కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. ఎంసిఎంసి ద్వారా నిర్వహించే పెయిడ్ న్యూస్,రాజకీయ ప్రకటనల ముందస్తు అనుమతి,సోషల్ మీడియా,తదితర అంశాలను సమీక్షించడమే కాకుండా ఇందుకు సంబంధించిన అన్ని ఫైళ్లు,రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎప్పటికపుడు చురుకుగా ఉంటూ ప్రింట్ ,ఎలెక్ట్రానిక్ మీడియా లో వచ్చే పెయిడ్ న్యూస్, ప్రకటనలు పరిశీలించాలని, అనుమతులు సకాలంలో ఇవ్వాలని సమాచార శాఖ ఏ డి (డిపిఆర్ ఓ) వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏ డి యు.వెంకటేశ్వర్లు ఎమ్ సి ఎం సి కార్యకలాపాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఎం సి ఎం సి,డిపిఆర్ ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



(మొదటి పేజీ తరువాయి)

## రాహుల్ ఆస్తుల విలువ

25 లక్షల బ్యాంకు డిపాజిట్‌లు, బాండ్‌లు, షేర్‌ల విలువ రూ.4.33 కోట్లు, మ్యూచ్యువల్ ఫండ్స్ విలువ రూ.3.81 కోట్లు, రూ.15.21 లక్షల విలువైన గోల్డ్ బాండ్స్, రూ.4.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలున్నట్టు అఫిడవిట్‌లో రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఇక స్థిరాస్తుల విషయానికొస్తే...వీటి విలువ రూ.11.15 కోట్లుగా ఉంది.

## ప్రజాస్వామ్య పరిరక్షణ

కేసీఆర్ ఒడిసి పట్ట లేదన్నారు. అవసరం లేకున్నా గొప్పల కోసం నాగార్జున సాగర్ నీటిని కిందికి ఎందుకు వది లారని ప్రశ్నించారు. 64.75 లక్షల మంది రైతులకు రైతుబంధును రైతుల ఖాతాల్లో వేశా మని తెలిపారు. రైతుబీమా కింద రూ. 1500 కోట్ల ప్రీమియం ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు అందజేస్తున్నామని చెప్పారు.

## నేత కార్మికులపై

కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని.. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అవసరం అయితే మరింత సాయం చేయాలని సూచించారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరమని, వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ సర్కార్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ అన్నారు. ఈ పదేండ్లలో నేతన్నలకు చేతి నిండా పని కల్పిస్తే.. కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిన తర్వాత సమైక్య రాష్ట్రంలో నాటి సంక్షోభం నెలకొందని ఆయన పేర్కొన్నారు. నేతన్నలకు ఆర్డర్లు ఆపడం సరికాదన్నారు. బీఆర్ ఎస్ హయాంలో మాదిరే నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు.

## మద్యం కేసులో కవితే అసలు

సందర్భంగా ఈడీ తన వాదనలు బలంగా వినిపించింది. అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని ఈడీ బలంగా వాదించింది. ఒకవేళ బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలియజేసింది. కవితకు వ్యతిరేకంగా అనేక ఆధారాలు ఉన్నాయని ఈడీ స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్‌ను ప్లాన్ చేసిందే కవిత అని ఆరోపించారు. ఫోన్ డేటా మొత్తాన్ని డిలీట్ చేశారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేదన్నారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేక ంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారని ఆరోపించారు.

## అసలు కథ

రైల్వేలో పేదలకు ఉద్యోగాలు ఇపిస్తానమని భూముల్ని కాజేసే వారు బీహార్ ప్రజలకు ఎప్పటికీ మేలు చేయలేరని మండిపడ్డారు. ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో వందేభారత్ వంటి అధునాతన రైళ్లు తిరుగుతున్నాయని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రపంచ దృష్టిలో భారత్ బలహీన దేశంగా ఉండేదని, ఇప్పుడు ప్రపంచ నాయకుడిగా ఎదిగిందని మోడీ అన్నారు.

కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో దేశ ప్రతిష్ట మసకబారిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో భారతదేశాన్ని బలహీన, పేద దేశంగా భావించారు. ఈ రోజు ప్రపంచానికి భారత్ దారి చూపించే స్థితికి ఎదిగిందని చెప్పారు.

### రాజ్యసభ సభ్యురాలిగా

ఆ తరవాత ఆమెని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎంపిక చేసింది. 77 ఏళ్ల వయసులో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం కష్టమని భావించిన ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. యూపీలోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ ఎంపీగా ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్‌కి ఈ నియోజకవర్గం కంచు కోటలాంటిది. అయితే...ఈ సారి ఇక్కడ ఎవరిని బరిలోకి దింపాలన్న తర్జనభర్జన కొనసాగుతోంది.

## తెలంగాణ భవన్‌కు వాస్తు దోషం

**హైదరాబాద్,ఏప్రిల్4:** భారాస కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పులు చేస్తున్నారు. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు నేతల వలసలు కూడా పెరిగాయి. వాస్తుదోషం కారణంగానే పార్టీకి కష్టాలు వచ్చాయని నేతలు భావిస్తున్నట్టు సమాచారం. దీంతో అవసరమైన మార్పులు.. చేర్పులు చేయాలని నిర్ణయించారు. ఇందులో ప్రధానమైనది కార్యాలయంలోకి వెళ్లే గేటు. తెలంగాణ భవన్ తూర్పు అభిముఖంగా ఉండగా.. వాయువ్య దిశలో ఉన్న గేటు నుంచి రాకపోకలు సాగుతున్నాయి.

# బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా పాలకూరి రవి గౌడ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4. (క్విక్ టుడే) :** నల్లగొండ పట్టణంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నూతన కార్యాలయాన్ని ప్రారంభించి జిల్లా అధ్యక్షులుగా పాలకూరి రవి గౌడ్ బాధ్యతలు చేపట్టినారు. ఈ సందర్భంగా పాలకూరి రవి గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కోరారు..జనాభాలో 56% బీసీలు ఉన్నప్పటికీ రాజకీయాలలో వెనుకబడి పోవడానికి కారణం బీసీలలో చైతన్యం లేకపోవడమేనని, చైతన్యం లేదనే కారణం చేత కొన్ని సామాజిక వర్గాలు బీసీలపై వివక్ష చూపిస్తున్నారుఅన్నారు. కులవృత్తులపై ఆధారపడ్డ బీసీ సామాజిక వర్గాలను ప్రభుత్వాలు కూడా పట్టించుకునే పరిస్థితిలో లేవు అన్నారు. చట్టసభలలో బీసీ ప్రాధాన్యతను లేకపోవడం కారణం చేత బీసీల హక్కుల గురించి మాట్లాడేవారు లేకపోయారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును అందరం వినియోగించుకోవాలని ఓటు వేసే ముందు బీసీల సమస్యల పరిష్కారాన్ని కృషి చేసే వాళ్లకు తమ ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు..మహాత్మా జ్యోతిబా రావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసారు అని వారిని కొనియాడారు. సమాజంలో అందరం అన్నదమ్ముల వలె ఐక్యత భావంతో ముందుకు పోవాలని వెనుకబడిన కుటుంబాలను ఆదుకునే విధంగా ప్రభుత్వాలకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నాటి యాదగిరి బీసీ రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా అధ్యక్షుడు, రాజరికం నరసింహా చారి, అఖిలభారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మల్లికార్జున్ గౌడ్, జక్కల సుధాకర్ యాదవ్, బాసాని నరసింహ, నాగోజు నరేష్ చారి, శ్రీశైలం యాదవ్, శ్రీపాద జైశ్రీరామ్, కొండోజు వేణు, గడ గోజు విజయ్ చారి వేముల దశరథ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుకోవాలి

**– జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 4. (క్విక్ టుడే) :** లోక సభ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన అత్యవసర సేవలు అందించే శాఖల ఉద్యోగులందరు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉన్న ఎఫ్ సి ఐ,బి ఎస్ ఎన్ ఎల్ ,రైల్వే, వైద్య ఆరోగ్య,ట్రాన్స్పోర్ట్,టి ఎస్ ఎస్ పి డి సి ఎల్,పౌరసరఫరాలు, ఎక్సయిజ్,పోలీస్,ఫైర్,ఇంటలిజెన్స్,ఐ అండ్ పి ఆర్ శాఖల నోడల్ అధికారులతో పోస్టల్ బ్యాలెట్ పై సమీక్షించారు. పై శాఖల అధికారులందరు వారి నియంత్రణలో పని చేసే ఉద్యోగులందరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు వెంటనే ఫారం-12 -డి ని అందజేసి ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పాలని అన్నారు.ఏ ఒక్క ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి తమకు తెలియదని చెప్పకూడదన్నారు.ఫారం -12 పొందిన ఉద్యోగులందరు వారి ఎన్నికల డ్యూటీ ఆర్డర్,ఓటరు గుర్తింపు కార్డ్ పూర్తి వివరాలతో,మీడియా ప్రతినిధులైతే ఎన్నికల సంఘం జారీ చేసిన అథారిటీ లెటర్ జతచేసి సంబంధిత నోడల్ అధికారికి నిర్దేశించిన సమయంలో సమర్పించి ధ్రువీకరణ పొంది సంబంధిత ఏ ఆర్ ఓ కు సమర్పించాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ పోస్ట్ ద్వారా వేసే ఓటు కాదని,ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ కేంద్రాలకు ఉద్యోగి స్వయంగా వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనే ఉద్యోగుల వివరాలన్నీ ఎక్సెల్ షీట్ లో పొందుపరచాలని జిల్లా నోడల్ అధికారిణి ని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. డి ఆర్ ఓ డి.రాజ్యలక్ష్మి,పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారిని వి.శ్రీదేవి,ఆయా శాఖల పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు హాజరయ్యారు.



# కడప నంద్యాల జిల్లాల్లో నిజం గెలవాలి

## నారా భువనేశ్వరి పర్యటన

**కడపఏప్రిల్4:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి జిల్లా పర్యటన కొనసాగుతోంది. మండుటెండను కూడా లెక్క చేయకుండా భువనేశ్వరిని కలిసేందుకు భారీగా టీడీపీ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడ్డారన్నారు. వైసీపీ రాక్షసపాలనలో టీడీపీ కార్యకర్తలను చంపడం, హింసించడం, ఇబ్బందులు పెట్టడం అలవాటుగా మారిందని విమర్శించారు. వైసీపీ చేసే ప్రతీ తప్పును చంద్రబాబుపై నెట్టేస్తున్నారని మండిపడ్డారు. గంజాయి, ఇసుక, భూకబ్జాలు, కల్తీ మద్యం మాఫియా ముఠాలలో ఏపీని వైసీపీ ముందు వరుసలో నిలబెట్టిందని భువనేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా.. నిజం గెలవాలి యాత్రలో భాగంగా ఈరోజు ఉదయం జిల్లాలకు చేరుకున్న భువనేశ్వరి ముందుగా నగరంలోని 44 డివిజన్ చమ్మమియాపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చెంద్రాయుడు అనే భాదితుడి కుటుంబాన్ని పరామర్శించారు. చెంద్రాయుడు చిత్రపటానికి పూలమాలవేసి భువనేశ్వరి పరామర్శించారు. కడప, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గాల్లో భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన సాగనుంది. కడప, ప్రొద్దుటూరు, డోన్, నంద్యాల, శ్రీశైలం, పాణ్యం, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భువనమ్మ పర్యటించనున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించనున్నారు. ఈరోజు నుంచి మొదలయ్యే టూర్‌లో 12 మంది కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించనున్నారు. నందికొట్కూరులో 1, పాణ్యంలో 2, శ్రీశైలంలో 3, నంద్యాలలో 2, డోన్‌లో 2, ప్రొద్దుటూరులో 1, కడపలో 1 కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తారు.

# మరో రెండు స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన

**అవనగిడ్డ నుంచి మండలికి చోటు**
**రైల్వేకోడూరులో యనమల స్థానంలో అరవ శ్రీధర్ ఎంపిక**
**అధికారిక ప్రకటన విడుదల చేసిన జనసేన**

**అమరావతి,ఏప్రిల్4:** ఎన్నికలు దగ్గరపడుతుంటంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొన్ఇన స్థానాల్లో మార్పులు చేర్పులు చేపట్టారు. తాజాగా తన పార్టీ నుంచి పోటీ చేయనున్న మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను ఖరారు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ పేరును ప్రకటించారు. అలాగే రైల్వే కోడూరు అభ్యర్థిగా అరవ శ్రీధర్‌ను ఎంపిక చేశారు. వీరిద్ది ఎంపికపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. వీరి ఎంపికను ధృవీకరిస్తూ జనసేన అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, రైల్వే కోడూరు స్థానానికి ఇప్పటికే యనమల భాస్కరరావు పేరును ప్రకటించారు. ఈయన అభ్యర్థిత్వంపై సర్వే నిర్వహించగా.. వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. దాంతో అభ్యర్థి పేరును మార్చేశారు. భాస్కరరావు స్థానంలో అరవ శ్రీధర్‌ను ఎంచుకున్నారు. కాగా, మిగిలిపోయిన పాలకొండ అసెంబ్లీ స్థానానికి ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని జనసేన నాయకులు చెబుతున్నారు. అభ్యర్థిపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరిస్తున్నారని, దాదాపు ఒక నిర్ణయానికి వచ్చేశారని అంటున్నారు. వీలైనంత త్వరగా పాలకొండ అభ్యర్థిని ప్రకటించేందుకు పార్టీ చీఫ్ సిద్ధంగా ఉన్నట్లు నేతలు చెబుతున్నారు. జనసేన, బీజేపీ, టీడీపీ పొత్తులో భాగంగా ఏపీలో 21 అసెంబ్లీ స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఒక్క స్థానానికి మినహా మిగిలిన అన్ని స్థానాలకు అభ్యర్థులను జనసేన ప్రకటించింది.

# అవినాశ్ ముందస్తు బెయిల్ రద్దు చేయాలి: సిబిఐ

**హైదరాబాద్,ఏప్రిల్4:** అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోరుతూ.. వివేకా హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సీబీఐ గురువారం కౌంటరు దాఖలు చేసింది. వైఎస్ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ రద్దు చేయాలని సీబీఐ కోరింది. హైకోర్టు విధించిన బెయిల్ షరతులు ఆయన ఉల్లంఘించారని తెలిపింది. అవినాష్‌రెడ్డి, ఇతర నిందితులు అత్యంత ప్రభావితం చేసే వ్యక్తులు. నిందితులు ఇప్పటికే పలువురు సాక్షులను ప్రభావితం చేశారు. వివేకా హత్యకేసులో దస్తగిరి కీలక సాక్షి, అప్రూవర్. అతనితో పాటు కుటుంబ సభ్యులనూ నిందితులు బెదిరిస్తున్నట్టు దస్తగిరి చెబుతున్నారు. బెదిరింపులు, ప్రలోభాల నుంచి దస్తగిరి, ఇతర సాక్షులను కాపాడాలంటే అవినాష్ బెయిల్ రద్దు చేయాలి' అని సీబీఐ కోరింది.

# పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లు,ఎస్పీలు

## పల్నాడు ఎస్పీగా బిందు మాధవ్

**అమరావతి,ఏప్రిల్4:** ఏపీలో ముగ్గురు కలెక్టర్లు, ఐదుగురు ఎస్పీలపై ఎలక్షన్ కమిషన్ బదిలీ వేటు వేసిన నేపథ్యంలో ఆయా స్థానాల్లో కొత్తవారిని నియమించారు. అధికార వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న విపక్షాల ఫిర్యాదుతో ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా బదిలీ అయినవారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ ఇసి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సాయంత్రంలోగా విధుల్లో హాజరు కావాలని ఆదేశించింది. కృష్ణా జిల్లా కలెక్టర్ గా డీకే బాలాజీ, అనంతపురం కలెక్టర్ గా వి.వినోద్ కుమార్, తిరుపతి కలెక్టర్ గా ప్రవీణ్ కుమార్ లను నియమించింది. కొత్త ఎస్పీల జాబితాలో చిత్తూరు ఎస్పీగా మణికంఠ, గుంటూరు రేంజ్ ఐజీగా సర్వశ్రేష్ట త్రిపాఠి, ప్రకాశం ఎస్పీగా సునీల్, పల్నాడు ఎస్పీగా బింధు మాధవ్, అనంతపురం ఎస్పీగా అమిత్ బర్దార్,నెల్లూరు ఎస్పీగా ఆరీఫ్ లను నియమించింది ఈసీ. కొత్తగా నియమించబడ్డ కలెక్టర్లు, ఎస్పీలు ఏప్రిల్ 4వ తేదీ సాయంత్రం 8గంటల లోగా విధులకు హాజరు కావాలని ఆదేశించింది.

# సందేశ్‌ఖాళీ ఘటనపై హైకోర్టు ఆగ్రహం

**ప్రభుత్వానికి ఇది సిగ్గుచేటన్న ధర్మాసనం**
**టీఎంసీ నేత షేక్ షాజహాన్ అకృత్యాలపై మండిపాటు**
**నిందితుడిని పట్టుకునేందుకు 55 రోజులు కాలయపాన**
**మమతా బెనర్జీ ప్రభుత్వ తీరుపై ఆక్షేపణ**



**కోల్‌కతా,ఏప్రిల్4:**పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై కోల్‌కతా హైకోర్టు గురువారం నాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సందేశ్‌ఖాళి ఘటనకు సంబంధించి అఫిడవిట్లపై చీఫ్ జస్టిస్ టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. సందేశ్‌ఖాళిలో టీఎంసీ నేత షేక్ షాజహాన్, అతని అనుచరులు దోపిడీ, భూ కబ్జా, లైంగిక వేధింపుల గురించి బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. షాజహాన్ నుంచి టీఎంసీ ప్రభుత్వం కాపాడటం సరికాదని అభిప్రాయ పడింది. 'సందేశ్ ఖాళిలో జరిగిన దారుణాలపై దాఖలైన ఒక్క అఫిడవిట్ నిజమైనా సరే సిగ్గుచేటు. పశ్చిమ బెంగాల్‌లో అసలు మహిళలకు రక్షణ ఉందా..? మహిళల వేధింపులకు సంబంధించి ఒక్క అఫిడవిట్ రుజువు అయినా సరే రాష్ట్రానికి ఉన్న పేరు పోతుంది. ఇందుకు సందేశ్ ఖాళి జిల్లా యంత్రాంగం, అధికార పార్టీ నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుంది అని' చీఫ్ జస్టిస్ టీఎస్ శివజ్ఞానం ఆగ్రహం వ్యక్తం చేశారు. సందేశ్ ఖాళిలో జరిగిన దారుణాలు వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రధాన నిందితుడు షేక్ షాజహాన్‌ను అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా ఉన్నారు. అన్ని వర్గాల నుంచి ఒత్తిడి రావడంతో 55 రోజుల తర్వాత అరెస్ట్ చేశారు. ఆ అంశంపై సీజే శివజ్ఞానం మండిపడ్డారు. 'నిందితుడుని పట్టుకునేందుకు ఇంత సమయం ఎందుకు పట్టింది. షాజహాన్‌ను పట్టుకునేందుకు 55 రోజులు ఎక్కడ పరుగెత్తారు. దాగుడు మూతలు ఎక్కడ ఆడారు. మీరు కళ్లు మూసుకుంటే ప్రపంచం నల్లగా మారదు అని' సీజే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ లోని సందేశ్‌ఖాలీ గ్రామం ఇటీవల వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. అధికార తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన షాజహాన్ షేక్, అతడి అనుచరులు.. మహిళలపై అకృత్యాలకు పాల్పడటమే గాక, వారి భూములను బలవంతంగా లాక్కొన్నట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనలపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై కలకత్తా హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. పౌరుల భద్రతకు ముప్పు ఏర్పడితే.. అందుకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని స్పష్టంచేసింది. ఈ వివాదంపై దర్యాప్తు జరిపించాలని దాఖలైన అఫిడవిట్‌లపై స్పందిస్తూ.. 'అఫిడవిట్ లో పేర్కొన్న ఒక్క విషయం నిజమైనా, అందులో ఒక శాతం వాస్తవమున్నా అది సిగ్గుచేటు. అధికార పార్టీ, స్థానిక యంత్రాంగం అందుకు పూర్తి నైతిక బాధ్యత వహించాలి' అని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అలాగే అరెస్టు తప్పించుకునేందుకు షాజహాన్ షేక్ కొంతకాలంపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. 55 రోజుల పాటు షాజహాన్ పరారీలో ఉండడంపై కోర్టు అసహనం వ్యక్తంచేసింది. ఫిబ్రవరి నెలలో పోలీసులు అతడిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఇదిలాఉంటే, షాజహాన్ అకృత్యాలకు ఎదురొడ్డి నిలిచిన రేఖా పత్రా.. అక్కడి మహిళలు చేపట్టిన ఆందోళనలకు నాయకత్వం వహించారు. అతడి అనుచరుల బెదిరింపులకు లొంగకుండా ధైర్యంగా ముందుకొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడమే గాక.. కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆమెకు బెంగాల్‌లోని బసిర్‌హాట్ స్థానం నుంచి భాజపా టికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# చంద్రబాబు కుట్రలు ప్రజలు గ్రహించారు

**పెన్షన్ల పంపిణీలో బాబు దుష్ప్రచారం**
**అవినీతి లేకుండా చేసేందుకే వలంటీర్లు**
**నేరుగా పెన్షన్లు అందించడమే లక్ష్యం**
**వలంటీర్లపై నీచమైన ఆరోపణలు**
**పెషన్ రాజకీయాలపై మండిపడ్డ సజ్జల**



**అమరావతి,ఏప్రిల్4:** చంద్రబాబు, పవన్, లోకేష్ రెండేళ్లుగా వాలంటీర్లపై నీచమైన ఆరోపణలు చేస్తున్నారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఏపీలో జరుగుతున్న పెన్షన్ రాజకీయాలపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. విజయవాడలో మీడియా సమావేశంలో టీడీపీ నేతలు చేస్తున్న అవాస్తవాలపై మండిపడ్డారు. సంక్షేమ పథకాల పంపిణీలో అవినీతి లేకుండా ఉండాలని సీఎం జగన్ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారని వివరించారు. వైసీపీ కోసం వాలంటీర్లను తీసుకొచ్చారని తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అవ్వాతాతలకు వాలంటీర్ల ద్వారా నేరుగా పెన్షన్లు అందకుండా చేయాలనే.. చంద్రబాబు నేరుగా కాకుండా నిమ్మగడ్డ రమేష్ ఏర్పాటు చేసుకున్న సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ ద్వారా ఫిర్యాదు చేయించారన్నారు. తన మీదకు వస్తుందనే భయంతో డబ్బులు లేక పెన్షన్లు వాయిదా వేశారని దుష్ప్రచారం చేశారు. అంతేకాకుండా టీడీపీ అధికారంలోకి వస్తే రూ.3 వేలు ఉన్న పెన్షన్‌ను రూ. 4 వేలు ఇస్తామని తప్పుడు హామీ ఇస్తున్నారని ఆరోపించారు.చంద్రబాబు అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందో రెండు రోజుల్లో ప్రజలకు తెలిసిందని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పింఛన్ల పంపిణీకి వాలంటీర్ల విషయంలో ఎన్నికల కమిషన్ పై టీడీపీ నేతలు వత్తిడి తీసుకు వచ్చారని ఆరోపించారు. మార్చి 31వ తేదీ ఆర్థిక సంవత్సరం చివరి రోజు కాబట్టి ఏప్రిల్ ఒకటోతేదీన బ్యాంకుల నుంచి డబ్బులు తీసుకునేందుకు కొంత ఆలస్యమయిందని, అయితే దీనిపై ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖజానాలో డబ్బులు లేవంటూ టీడీపీ నేతలు తప్పుడు ప్రచారానికి దిగారన్నారు. వాలంటీర్ల వ్యవస్థను పక్కన పెట్టడం వల్ల ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుసుకుని చేసిన తప్పును సరిదిద్దుకేనే పనిలో టీడీపీ నేతలు పడ్డారన్నారు. జన్మభూమి కమిటీల మాదిరి కాదని, వాలంటీర్ల వ్యవస్థ ప్రజలకు సేవ చేసేందుకు ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ప్రజల్లో మంచి పేరు వచ్చిందన్నారు. పింఛన్ల పంపిణీ విషయంలో ఏం జరిగిందన్నది ప్రజలకు తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇవ్వలేదన్న వారే సచివాలయ సిబ్బంది చేత పంపిణీ చేయించవచ్చు కదా? అని ప్రశ్నిస్తున్నారన్నారు. అడ్డం గొట్టింది చంద్రబాబు అన్న సంగతి అందరికీ తెలుసునని, అది ప్రజలకు కూడా అర్థమయిందన్నారు.చంద్రబాబు కుట్రలను ప్రజలు అర్థం చేసుకున్నారు. కూటమి పార్టీలన్నీ అధికారులపై ఒత్తిడి తెస్తున్నాయి. టీడీపీ , జనసేన, బీజేపీ కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఈసీపై ఒత్తిడి తేవడంతో అధికారుల బదిలీ జరుగుతోంది. చంద్రబాబు, పురందేశ్వరి ఫెయిల్యూర్ నేతలు అంటూ సజ్జల మండిపడ్డారు. చంద్రబాబుకు సమాజం లో ఉండే అర్హత లేదని విమర్శించారు. అవసాన దశలో ఉన్న పార్టీకి అధ్యక్షుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకూ 60 శాతం పెన్షన్లు పంపిణీ జరిగిందని వెల్లడించారు. చంద్రబాబు ఎంత సంజాయిషీ ఇచ్చినా జనం నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. పెన్షన్ల విషయంలో తమపై ప్రజాగ్రహం వస్తుందని టీడీపీ గుర్తించిందన్నారు. అందుకే ఈసీ పై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. సాధారణంగా వాలంటీర్ వ్యవస్థ ఉండి ఉంటే ప్రతి నెల ఒకటో తారీఖు 80 నుంచి 90 శాతం పెన్షన్ పంపిణీ పూర్తయ్యేదని చెప్పారు. ప్రస్తుతం వాలంటీర్లను విధుల్లో కొనసాగించ కూడదన్న ఈసీ ఆదేశాలతో పెన్షన్ల పంపిణీలో జాప్యం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకూ 60 శాతం మందికి వృద్దాప్య పెన్షన్ అందజేశామని వివరించారు. ప్రతి ఒక్కరికీ పెన్షన్లు ఇస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని సజ్జల రామకృష్ణా రెడ్డి ధైర్యం చెప్పారు.

# అమేథీలో స్మృతిపై పోటీకి వాద్రా

**రంగంలోకి దింపాలని కాంగ్రెస్ యోచన**
**రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రియాంక భర్త వెల్లడి**



**న్యూఢిల్లీ,ఎప్రిల్4:** యూపిలోని అమేథీ నుంచి కేంద్రమంత్రి స్మృతి ఇరానీని ఢీకొనేందుకు కాంగ్రెస్ రంగం సిద్దం చేసింది. ప్రియాంక భర్త వాద్రాను రంగంలోకి దింపాలని యోచిస్తోంది. కాంగ్రెస్ వారసత్వంలో ఇప్పుడు అల్లుడు కూడా దిగబోతున్నాడు. ఈ క్రమంలో రాజకీయాల్లోకి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా వెల్లడించారు. తాను రాజకీయాల్లోకి రావాలని అమేథి నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. అమేథి ప్రస్తుత ఎంపీ స్మృతీ ఇరానీ వల్ల నియోజకవర్గ ప్రజలు బాగా నిరాశకు గురయ్యారని చెప్పారు. అందుకే గాంధీ కుటుంబ సభ్యుడిని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్మృతీ ఇరానీని ఎంపీగా గెలిపించి తప్పు చేశామనే భావన ఇప్పటికే ఈ నియోజకవర్గలో ఉందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అమేథి నియోజకవర్గ ఎంపీగా స్మృతీ ఇరానీ.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటు పడలేదని.. కేవలం గాంధీ కుటుంబంపై ఆరోపణలు చేయడానికి, వారిని కించ పరచడం కోసమే ఆమె పని చేశారని రాబర్ట్ వాద్రా వివరించారు.అలాగే స్మృతీ ఇరానీని గెలిపించి తప్పు చేశామని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారని.. అందుకే గాంధీ కుటుంబ సభ్యుడు రావాలని వారు ఆకాంక్షిస్తున్నారన్నారు. రాయబరేలి లేదా అమేథి నుంచి ఎన్నికల బరిలో దిగి.. ఆయా నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అలాగే వారి భద్రత కోసం పాటు పడతానని చెప్పారు. ఇప్పటికే అమేథి, రాయబరేలి, సుల్తాన్‌పూర్, జగదీష్‌పూర్ ప్రజల కోసం గాంధీ కుటుంబం చాలా పాటుపడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.మరోవైపు రాయబరేలి లేదా అమేథి నుంచి ప్రియాంకా గాంధీ బరిలో దిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకోసం ఆమె అభ్యర్థిత్వంపై పరిశీలన జరుగుతోన్నట్లు సమాచారం. ఇక అమేథి నుంచి మళ్లీ రాహుల్ గాంధీ పోటీ చేయాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులు చాలా బలంగా కోరుకుంటున్నారు. అయితే గత ఎన్నికల్లో అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో దిగారు. ఆమె చేతిలో రాహుల్ గాంధీ ఓటమి పాలయ్యారు. మరోవైపు కేరళలోని వాయునాడు నుంచి కూడా రాహుల్ గాంధీ బరిలో దిగారు. దీంతో ఆయన వాయునాడు ఎంపీగా కొనసాగారు. ఇక ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్ర రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించడం ఇదే తొలిసారి కాదు. గతంలో అంటే 2022, జులైలో నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, అత్త సోనియా గాంధీని నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీ ల్యాండరింగ్ కేసులో ఈడీ ప్రశ్నించింది. ఆ సమయంలో సైతం తాను రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తానని రాబర్ట్ వాద్రా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఇళ్ల స్థలాల పేరుతో భారీగా కమిషన్లు

## ధరలను పెంచి కోట్లు కొల్లగొట్టిన వైసిపి

## టిడిపి ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి ఆరోపణలు

**జమండ్రి,ఎప్రిల్4:** ఇళ్ల స్థలాల పేరుతో వైసీపీ నేతలు భారీగా కమిషన్లు కొట్టేశారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. అలాగే భూముల ధరలను పెంచి కోట్లాది రూపాయలు నొక్కేశారని అన్నారు. గురువారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తూర్పుగోదావరి జిల్లాలో అన్ని స్థానాల్లో టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో వైసీపీ నేతలు దోపీడీ చేశారన్నారు. పింఛన్ల పంపిణీపై జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.కుట్రలు, కుతంత్రాలతో జగన్ మళ్లీ జనాన్ని మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ కార్యకర్తలను వలంటీర్లుగా నియమించుకున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలపై ప్రచార పిచ్చితో జగన్ ఫొటోపెట్టుకున్నాడన్నారు. పిచ్చి తుగ్లక్ జగన్‌ను పిచ్చాసుపత్రిలో చేర్చాలని చెప్పారు. పిల్లలకు ఇచ్చే గుడ్డుపై దుర్మార్గుడు జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు. అధికారులు తటస్థంగా వ్యవహరించి ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేయాలని సూచించారు. కొంతమంది రాజమండ్రిలో ఇసుక డ్రెడ్జింగ్ చేస్తున్నారని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వైసీపీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. వైసీపీ మూర్ఖులను ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేసిన అదికారులను మార్చాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. కాపు రిజర్వేషన్ల కోసం ముద్రగడ పద్మనాభం ఉద్యమం చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. కాపులకు రిజర్వేషన్లు అవసరం లేదని చెప్పిన జగన్‌కు ముద్రగడ ఏలా మద్దతిస్తున్నారని నిలదీశారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో జనసైనికులంతా తనకు సహకరిస్తున్నారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.

# రుణమాఫీపై మాట తప్పిన కాంగ్రెస్

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**నాగర్‌కర్నూలు,ఎప్రిల్4:** అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఇచ్చిన మాటను తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాగర్‌కర్నూలు ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరగానే డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీ అటకెక్కినట్లేనా అని ప్రశ్నించారు. రైతులకు పెట్టుబడి సాయంగా కొత్త రుణాలు కావాలంటే, పాత అప్పు చెల్లించాల్సిందేనని బెదిరిస్తున్నారని.. రైతుల మెడపై కత్తి పెట్టి మరీ వేధిస్తూ బ్యాంకర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అయ్యా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మీకు డిసెంబర్ 9 గుర్తుందా? లేదా? అని నిలదీశారు. అధికారం మత్తులో మునిగి, ప్రతిపక్ష ఎమ్మెల్యేల కొనుగోలులో పడి ఆ తేదీ, రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. అధికారం దక్కగానే ప్రజలకిచ్చిన హామీలన్నీ 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, వాటిని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అన్నదాతల ఆగ్రహానికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# ఆగివున్న లారీని ఢీకొన్న ఆటో ప్రమాదంలో ఇద్దరు వ్యక్తుల మృతి

**సూర్యాపేట,ఎప్రిల్4:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొట్టగా, దాన్ని మరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు మృతి చెందగా, మరో 20 మంది వరకు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృత దేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్

## కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శ

**కరీంనగర్,ఎప్రిల్4:** కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ కాళేశ్వరం అంటే బీఆర్ఎస్ కృష్ణ వాటర్ అని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్ అంటే బీఆర్ఎస్ నీళ్లు ఇవ్వట్లేదని అంటుందన్నారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. 6 గ్యారెంటీల అమలుపై చర్చ నడుస్తోందన్నారు. మహిళలకు రూ. 2500 , రూ. 4000 పెన్షన్ ఎక్కడ అని అడుగుతున్నారని చెప్పారు. రైతు భరోసా రూ.15 వేలు ఎక్కడని రైతులు కాంగ్రెస్ నేతలను ప్రశ్నిస్తున్నారన్నారు. వ్యవసాయ కూలీలు రూ.15 వేలు ఇవ్వట్లేదని, వడ్లకు రూ. 500 బోనస్ ఎందుకు ఇవ్వట్లేదని రైతులు నిలదీస్తున్నారన్నారు. ఈ హామీలన్నింటిపై ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకథ ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని ఆరోపించారు. 100రోజుల పాలనపై మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు 6 గ్యారెంటీలపై ఎందుకు ప్రశ్నించడం లేదని బండి సంజయ్ అన్నారు.

# జగన్‌కు మరోఛాన్స్ లేదు

# ఇక నో చాన్స్ అంటూ ప్రచారం

## పాలకొల్లులో నేటి చంద్రబాబు రోడ్‌షోకు ఏర్పాట్లు



**భీమవరం,ఎప్రిల్4:** జగన్ విముక్త ఆంధ్రప్రదేశే తమ కూటమి లక్ష్యం అని పాలకొల్లు విపక్ష నేతలు స్పష్టం చేశారు. ఒక్క ఛాన్స్.. ఒక్క ఛాన్స్ అన్న వైసీపీకి ఇంకా నో ఛాన్స్.. అని తేల్చి చెప్పారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. రూ. 12 లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. జగన్ విముక్త ఆంధ్రప్రదేశే తమ కూటమి లక్ష్యంగా చెప్పారు నేతలు. ఒక్క ఛాన్స్.. ఒక్క ఛాన్స్ అన్న వైసీపీకి ఇంకా నో ఛాన్స్.. అని, ఈ ఎన్నికల్లో జగన్ తట్టాబుట్టా సర్దుకోవాల్సిందేనని చెప్పారు. జనాల చేతిలో వైసీపీ చావుదెబ్బ తినడం ఖాయం అన్నారు. పాలకొల్లులో శుక్రవారం సాయంత్రం జరగబోయే చంద్రబాబు నాయుడు రోడ్ షో కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు విపక్ష కూటమి నేతలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బోణం చినబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక వివరాలు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు చంద్రబాబు నాయుడు రోడ్ షో, భారీ బహిరంగ సభ ఉంటుందని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు కూటమి నేతలు. పాలకొల్లు ÷ర్ స్టేషన్ సెంటర్ నుంచి గాంధీబొమ్మల సెంటర్ వరకు చంద్రబాబు రోడ్ షో ఉంటుందన్నారు. ప్రజాగళం సభను విజయవంతం చేయడానికి రైతులు, యువకులు, నిరుద్యోగులు కదిలి వస్తారని చెప్పారు. మహిళలు స్వచ్ఛందంగా గడపగడప నుంచి బయటకు వచ్చి కదం తొక్కుతారన్నారు. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం పాలనా విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు విపక్ష నేతలు. బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్‌లో 10 శాతం తగ్గించి 26 వేల రాజకీయ పోస్టులు పోగొట్టారని ఆరోపించారు. తెలుగుదేశానికి పాలకొల్లు నియోజకవర్గం కంచుకోట అని.. ఇప్పుడు జనసేన, బీజేపీ తోడు కావడంతో మరింత బలపడిందన్నారు. శుక్రవారం పాలకొల్లులో చంద్రబాబుకు ఘన స్వాగతం పలుకుతామని చెప్పారు.

# షకీల్ కుమారుడు సాహిల్‌కు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్,ఎప్రిల్4:** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్‌కు హైకోర్టులో కాస్త ఊరట కలిగింది. ప్రజాభవన్ వద్ద బారికేడ్లను ఢీ కొట్టి పారిపోయిన కేసులో సాహిల్‌కు పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. నోటీసులు రద్దు చేయాలని సాహిల్ హైకోర్టులో పిటిషన్ వేశారు. నోటీసులు రద్దు చేస్తే భారతదేశానికి వచ్చి విచారణకు సహకరిస్తానని సాహిల్ స్పష్టం చేశారు. సాహిల్ అభ్యర్థనను హైకోర్టు ధర్మాసనం పరిగణలోకి తీసుకుంది. లుక్ అవుట్ నోటీసులు సస్పెండ్ చేసింది. ఈ నెల 19వ తేదీ లోగా పోలీసుల ఎదుట లొంగిపోవాలని హైకోర్టు స్పష్టం చేసింది

# నీలం మధుకు టిక్కెట్‌పై కాటా ఆగ్రహం

## ఇద్దరి మధ్య సయోధ్యకు దిగిన కొండా సురేఖ



**హైదరాబాద్,ఎప్రిల్4:** మెదక్ పార్లమెంటును గెల్చుకునే క్రమంలో నేతల మధ్య సయోధ్యకు కాంగ్రెస్ రంగంలోకి దిగింది. అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి నీలం మధు, కాటా శ్రీనివాస్ గౌడ్ మధ్య రాజకీయ పంచాయితీ కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధును కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, నీల మధు మధ్య సయోధ్య కుదుర్చేందుకు మంత్రి కొండా సురేఖ రంగంలోకి దిగారు. ఈ క్రమంలో కొండా సురేఖ నీలం మధుతో కలిసి కాటా శ్రీనివాస్ గౌడ్, ఆయన భార్య సుధారాణిని కలిశారు. ఈ సందర్భంగా కాటా సుధారాణి.. కొండా సురేఖ ముందే నీలం మధుపై మండిపడ్డారు. దీంతో నీలం మధు ఏదో చెప్పబోతుండగా, సుధారాణి అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న మర్యాదతోనే నీలం మధుని ఏమనలేకపోయాం. లేదంటే నీలం మధు చెంప పగలకొట్టాలనుకున్నా.. నా భర్తను ఇష్టమొచ్చినట్లు మాట్లాడిండు.. మధుకి కామన్ సెన్స్ లేదంటూ సుధారాణి కడిగిపారేశారు. ఇక కొండా సురేఖ సుధారాణిని సముదాయించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నీలం మధు బీఎస్పీ తరపున పోటీ చేసి కాటా శ్రీనివాస్ ఓటమికి కారణం అయ్యారని ఆయన అనుచరులు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇంత చేసినా కూడా మళ్లీ నీలం మధును ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడాన్ని కాటా శ్రీనివాస్ వ్యతిరేకించారు. తన గెలుపును అడ్డుకున్న నీలం మధుకి టికెట్ ఎలా ఇస్తారని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌ను ప్రశ్నించినట్లు సమాచారం.

# వైసిపికి ఆమంచి రాజీనామా

## కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయం

**చీరాల,ఎప్రిల్4:** ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది.. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరింత రక్తికట్టిస్తున్నాయి. ముఖ్యంగా నేతల కప్పదాట్లు ఊపందుకున్నాయి.

ఇప్పటికే అధికార పార్టీకి చెందిన కీలక నేతలు ఆ పార్టీని వీడగా.. మరికొందరు ఆ బాటలో నడుస్తున్నారు. తాజాగా వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ మోహన్. వైసీపీకి రాజీనామా చేశారు. చీరాల వైసీపీ టిక్కెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆమంచి, అప్పటి నుంచి ఆయన పార్టీ మారాలని యోచిస్తున్నారు. తాజాగా తన నిర్ణయాన్ని ఖరారు చేసుకున్నారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు.. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆమంచి కృష్ణ మోహన్ తెలిపారు.

# జపాన్ లో భారీ భూకంపం..

## రిక్టరు స్కేలుపై 6.3గా తీవ్రత నమోదు..!



**టోక్యో,ఏప్రిల్4:** గత కొద్దీ రోజుల నుండి తూర్పు ఆసియా దేశాలను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం తెల్లవారుజామున తైవాన్ లో ఓ శక్తిమంతమైన భూకంపం వణికించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా జపాన్ దేశంలో కూడా భూకంపం సంభవించింది. నేటి ఉదయం హొన్షు తూర్పు తీరంలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు యూరోపియన్ %--% మెడిటరేనియన్ సిస్మోలాజికల్ సెంటర్ వివరాలను వెల్లడించింది. ఈ భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.3గా నమోదైనట్లు వెల్లడించింది.తాజాగా సమభావనిచ్చిన ఈ భూకంపం భూమికి 32 కి.మీ. లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఇకపోతే, ఈ సంఘటనలో ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు. జపాన్ రాజధాని 'టోక్యో' నగరంలో కూడా ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు అక్కడి స్థానిక మీడియా వెల్లడించింది. ఇక, తైవాన్ లో బుధవారం ఉదయం నాడు భారీ భూకంపం సంభవించిన విషయం మనకు తెలిసిందే. ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 7.2 తీవ్రతతో సంభవించినట్టు తైవాన్ భూకంప పరిశీలన సంస్థ తెలపగా, 7.4 తీవ్రతతో నమోదైనట్టు అమెరికా జియాలాజికల్ సర్వే మరో రిపోర్ట్ ఇచ్చింది. ఇక ఈ భూకంపం 25 ఏళ్లలో అతి పెద్ద భూకంపం ఇదే అని స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ భారీ భూకంపం తర్వాత మళ్లీ రిక్టరు స్కేలుపై 6.5 తీవ్రతత భూకంపం, అదే విధంగా భూమిలో ప్రకంపనలు సంభవించాయి.

# కొమురంభీం జిల్లాలో ఏనుగు బీభత్సం

## రైతులపై ఏనుగు దాడి.. ఇద్దరు మృతి

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా,ఏప్రిల్4:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏనుగు దాడికి మరో రైతు బలైపోయాడు. పెంచికలపేట మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కారు పోచయ్య అనే రైతు వ్యవసాయ పనుల కోసం పంట పొలంలోని కరెంటు మోటార్ వేయడానికి గురువారం) ఉదయం వెళ్లే క్రమంలో ఏనుగు ఒక్క సారిగా దాడి చేయడంతో..పోచయ్య అక్కడికక్కడే మృతి చెందారు. కాగా, నిన్న ( బుధవారం ) చింతల మానేపల్లి మండలం బోరేపల్లి గ్రామంలో శంకర్ అనే రైతుపై దాడి చేసి అక్కడికక్కడే చంపి వేసిన ఘటన మరిచిపోక ముందే.. నేటి ఉదయం కారు పోచయ్యపై దాడి చేసి చంపేయడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏనుగు దాడికి ఇద్దరు మృతి మరణించారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు కోరారు.ఇక, చింతలమానేపల్లి, పెంచికల్ పేట్, బెజ్జూర్ మండలాల్లో ఫారెస్ట్ అధికారులు డప్పు చాటింపు వేయిస్తున్నారు. పోలాల వైపు ఎవరు కూడా వెళ్లొద్దని పిలుపునిచ్చారు. ఏనుగు సంచారం నేపథ్యంలో అలెర్ట్ అయ్యారు. నిన్న టి నుంచి జిల్లాలో ఏనుగు సంచరిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# ఆర్టికల్ 370 పునరుద్ధరిస్తాం

## సీఏఏ, ఉగ్రవాద వ్యతిరేక చట్టాల రద్దు – సీపీఎం పార్టీ మేనిఫెస్టో విడుదల


**న్యూఢిల్లీ,ఏప్రిల్4:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సీపీఎం పార్టీ తన మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే చట్టవ్యతిరేక కార్యకలాపాల(నివారణ) చట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం వంటి కఠినమైన చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రకటించిన మేనిఫెస్టోలో పౌరసత్వ సవరణ చట్టంని కూడా రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. బీజేపీని ఓడించాలని, వామపక్షాలను బలోపేతం చేయాలని, కేంద్రంలో ప్రత్నామ్నాయ లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం ఓటర్లను కోరింది. పార్టీ తన మేనిఫెస్టోలో రాజకీయాల నుంచి మతం వేరు అనే సూత్రానికి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించింది. క్రూరమైన చట్టాల రద్దుకు సీపీఎం అండగా నిలుస్తుందని ప్రకటించింది. ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాలకు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చేందుకు పోరాడుతామని తెలిపింది. అతి సంపన్నులపై పన్ను విధిస్తామని, సాధారణ సంపద పన్ను, వారసత్వ పన్నుపై చట్టాన్ని ప్రవేశపెడతామని హామీ ఇచ్చింది.

# అందరిచూపు చీపురుపల్లిపైనే బొత్సను ఢీకొంటున్న కళా

## ఎవరు గెలుస్తారన్న దానిపై ఆసక్తి

**విజయనగరం,ఏప్రిల్4:** అందరి చూపు విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం పైనే ఉంది. ఇక్కడ మంత్రి బొత్స సత్యనారాయణ పోటీలో ఉండడం, ఆయనకు టిడిపి మాజీ అధ్యక్షుడు కిమిడి కళా వెంకట్రావు పోటీ నివ్వడంతో రసవత్తరంగా మారింది.ఒకరు సీనియర్ పొలిటిషియన్, ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. మరొకరు పాలిటిక్స్‌లో సీనియర్ కావడంతో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడుగా పనిచేసిన అనుభవం ఉన్నవారు. వీరిద్దరి మధ్య పోరు జిల్లాలోనే కాదు రాష్ట్ర రాజకీయాల్లోనూ ఆసక్తిగానే మారింది. అక్కడ అధికార, ప్రతిపక్షాలకు ఎవరి ఓటు బ్యాంక్ వారికుంటుంది. ఎవరి రాజకీయాలూ వారివే. హాట్‌హాట్ గా రాజకీయాలు సాగుతున్న ఆ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల పోరు మరింత రసవత్తరంగా మారనుంది. చీపురుపల్లి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత ఉన్న నియోజకవర్గం. ఇక్కడ మొదటి నుండి టీడీపీ, వైసీపీ నువ్వా ? నేనా అన్నట్లు ఉంటాయి. పోటీలో ఎవరు ఉన్నా పార్టీ ఓటు బ్యాంక్ మాత్రం ఏ పార్టీ ఓటు బ్యాంక్ ఆ పార్టీకి పదిలంగా ఉంటుంది. ఇక్కడ అధికార వైసీపీ నుండి సీనియర్ పొలిటీషియన్, మంత్రి బొత్స సత్యనారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నియోజకవర్గం నుండి ఈయన మూడో సారి ఎన్నికయ్యారు. నియోజకవర్గంలో బలమైన నేత. 1999 లో ఎంపీగా ఎన్నికైన బొత్స, ఆ తరువాత 2004లో చీపురుపల్లి నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అప్పటినుండి ఈ నియోజకవర్గాన్ని తనకు పెట్టనికోటగా మార్చుకున్నారు. బొత్స 2004లో ఇక్కడ నుండి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత నుండి తన వ్యక్తిగత ఇమేజ్ పెంచుకుంటూ, తనకంటూ ఒక బలమైన సొంత ఓటు బ్యాంకును క్రియేట్ చేసుకోగలిగారు.ఇక ఇక్కడ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నుండి మాజీ మంత్రి, మాజీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కిమిడి కళా వెంకట్రావు బరిలో దిగుతున్నారు. 1983 లో టీడీపీ నుండి తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన కిమిడి కళా వెంకట్రావు శ్రీకాకుళం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. ఉనుకూరు, ఎచ్చెర్ల నియోజకవర్గాల నుండి ఇప్పటివరకు ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి రాజ్యసభ సభ్యుడిగా, టీటీడీ చైర్మన్‌గా పనిచేశారు.






ఇప్పటివరకు శ్రీకాకుళం జిల్లా నుండి రాజకీయాలు నెరపిన కళా వెంకట్రావు తొలిసారి విజయనగరం జిల్లా చీపురుపల్లి నుండి బొత్స సత్యనారాయణపై బరిలో దిగనున్నారు. ఇద్దరు రాజకీయ ఉద్దండులు పోటీకి దిగడం ఇప్పుడు ఆసక్తిగా మారింది. అయితే ఇక్కడ వైసీపీ నుండి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జడ్‌పి ఛైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిన్న శ్రీను ఈ నియోజకవర్గం నుండే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్‌గా చిన్న శ్రీను కొనసాగుతున్నారు. చిన్న శ్రీను ప్రధానంగా ఈ నియోజకవర్గం పైనే ఫోకస్ పెడుతుంటాడు.. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సర్వీస్ ఇస్తుంటాడు. నియోజకవర్గంలో ఏ కార్యకలాపాలు అయినా ఈయన ముందుండి నడిపిస్తాడు. చిన్న శ్రీను నియోజకవర్గంపై బాగా గ్రిప్ ఉన్న నేత. అలాగే ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కూడా స్థానికుడు కావడం, గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి నేతల వరకు మంచి సంబంధాలు ఉండటం వైసీపీకి కలిసొస్తున్న మరో అంశం.. అలా స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి బొత్స, ఎంపీ బెల్లాన, జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను ముగ్గురు నియోజకవర్గ క్యాడర్‌ను ఏకతాటిపై నడిపిస్తూ వైసీపీకి ఇక్కడ కంచుకోటగా మార్చారు..రెండు లక్షల మంది ఓటర్లు ఉండే ఈ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో కాపు సామాజికవర్గానికి చెందిన వారు ఉంటారు. ఇక్కడ అభ్యర్థుల గెలుపోటములు ఈ సామాజికవర్గ ఓటర్లే నిర్దేశిస్తారు. అయితే ఇక్కడ నుండి పోటీ చేసే అభ్యర్థులు ఇరువురు కాపు సామాజికవర్గానికి చెందిన వారే కావడంతో కులాల ప్రస్తావన అంతగా రాదనే చెప్పాలి. అంతేకాకుండా ఈ నియోజకవర్గం ఆవిర్భావం నుండి టీడీపీకి కంచుకోట. పటిష్టమైన ఓటు బ్యాంక్ కలిగిన పార్టీగా చెప్పుకోవచ్చు. 1994, 1999లో ఇక్కడ నుండి కుల బలం లేని కమ్మ సామాజికవర్గానికి చెందిన గద్దె బాబురావు గెలిచారు. అలాగే, 2004, 2009 లో బొత్స చేతిలో గ్దదె బాబురావు స్వల్ప మెజారిటీతోనే ఓటమి పాలయ్యారు. అయితే 2004 తరువాత బొత్స చీపురుపల్లి నియోజకవర్గంలో తన హవా పెంచుకుంటూ వస్తున్నారు. రాష్ట్ర మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడుగా ఉండగా నియోజకవర్గంలో ఓ వైపు చిన్న శ్రీను, మరోవైపు బొత్స సతీమణి బొత్స ఝాన్సీ ఎంపిగా నియోజక వర్గానికి విస్తృత సేవలు అందించారు.. 2014 నాటికి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ తుడిచిపెట్టుకు పోతే కాంగ్రెస్ నుండి చీపురుపల్లి లో పోటీ చేసిన బొత్సకు సుమారు నలభై రెండు వేల పైచిలుకు ఓట్లు సాధించి రికార్డు సృష్టించారు. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి బొత్స, వైసీపీ నుండి బెల్లాన చంద్రశేఖర్, టీడీపీ నుండి కిమిడి మృణాళిని పోటీ చేయగా ముక్కోణపు పోటీలో టీడీపీ అభ్యర్థి మృణాళిని గెలిచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019లో బొత్స వైసీపీ నుండి పోటీ చేయగా కిమిడి మృణాళిని కుమారుడు కిమిడి నాగార్జున టీడీపీ నుండి పోటీ చేసి బొత్స చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో చీపురుపల్లికి చెందిన ఎంపి అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్ కూడా కావడంతో వైసీపీ ఓట్లు చీలకపోవడంతో పాటు అంతా ఏకతాటిపై నడిచి ఎన్నికలు చేయడంతో బొత్స గెలుపు నల్లేరు మీద నడక అయ్యింది.. అయితే ఇప్పుడు మరోసారి మంత్రి బొత్స సత్యనారాయణ ఎన్నికల బరిలో ఉండగా టీడీపీ నుండి కొత్తగా కిమిడి కళా వెంకట్రావు బరిలో ఉన్నారు. అయితే ఇక్కడ టీడీపీ ఇంచార్జిగా కిమిడి నాగార్జున కొనసాగుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కిమిడి నాగార్జునకు టిక్కెట్ దక్కలేదు. 2019 ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలైన కిమిడి నాగార్జున అప్పటి నుండి నియోజకవర్గంలోనే ఉంటూ స్థానిక క్యాడర్‌తో పాటు ప్రజలతో మమేకమై రాజకీయాలు చేశారు. అయితే ఆఖరి క్షణంలో కిమిడి నాగార్జునను ప్రక్కనబెట్టి కళా వెంకట్రావుకు టిక్కెట్ ఇచ్చింది అధిష్టానం. దీంతో కిమిడి నాగార్జున తీవ్ర మనస్తాపంతో ఉన్నారు. పలు ఆందోళనలు, నిరసనల రూపంలో తెలియజేశారు. నాగార్జునకు టిక్కెట్ ఇవ్వాలని క్యాడర్ సైతం పట్టుబట్టింది. నాగార్జున కూడా అంతే స్థాయిలో పార్టీపై, కిమిడి కళా వెంకటరావుపై విరుచుకుపడుతున్నారు. తమ సొంత పెద నాన్న అయినా వెనక్కి తగ్గేది లేదని హెచ్చరిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో చీపురుపల్లి నుండి ఇద్దరు రాజకీయ ఉద్దండులు పోటీచేస్తున్న నేపధ్యంలో ఈ నియోజకవర్గం పైనే ఇప్పుడు అందరి చూపులు ఉన్నాయని చెప్పాలి..

# నల్లగొండలో త్రిముఖ పోరు

## గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ మరోమారు విజయంపై దృష్టి పెట్టిన హస్తం పార్టీ




**నల్గొండ,ఏప్రిల్4:** నల్లగొండ పార్లమెంటుపై ప్రధాన రాజకీయ పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఆయా ప్రధాన పార్టీలు ముమ్మర కసరత్తు అనంతరం అభ్యర్థులను ప్రకటించాయి. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ గట్టి పట్టుదలతో ఉంది. గతంలో ఇక్కడి నుంచి ఉత్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట మినహా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జెండా పాతింది. ఈ క్రమంలో ఎలాగైనా కాంగ్రెస్‌ను ఢీకొని సత్తా చాటాలని కమలం, గులాబీ పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. నియోజకవర్గాల వారీగా ఆయా పార్టీల అంతర్గత సమావేశాలతో అభ్యర్థులు తమ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. నల్గొండలో పాగా వేసేందుకు ప్రధాన పార్టీలు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నాయి. గెలుపు కోసం అధికార, విపక్షాలు వ్యూహరచనల్లో మునిగి తేలుతున్నాయి.గతంలో మాదిరిగానే ఎంపి ఎన్నికల్లో అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత కలసి వస్తుందని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తమ సిట్టింగ్ పార్లమెంటు స్థానాన్ని నిలబెట్టుకునేందుకు హస్తం పార్టీ నేతలు వ్యూహరచన చేస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో తండ్రి జానారెడ్డి, రఘువీర్ రెడ్డి సోదరుడైన నాగార్జునసాగర్ కాంగ్రెస్ నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి సైతం ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. పార్లమెంటు పరిధిలోని సీనియర్లయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మిగతా ఎంఎల్‌ఎలంతా కలసి తన కుమారుడు రఘువీర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని జానారెడ్డి కోరినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయా నియోజకవర్గాల పరిధిలో ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో 5 లక్షల మెజార్టీ లక్ష్యంగా పని చేయాలని సీనియర్ నాయకుడు జానారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

1952లో నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ ఏర్పాటు తర్వాత మొదట్లో కమ్యూనిస్టులు గెలవగా ఆ తరువాత ఓసారి టిడిపి, అనంతరం కాంగ్రెస్ అభ్యర్థుల హవా కొనసాగింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 వేల 682 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్‌లకు గాను బిఆర్‌ఎస్ నుండి ఆరుగురు ఎంఎల్‌ఎలు గెలవగా, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ ఒక్కరే గెలిచారు. అయినప్పటికీ ఎంఎల్‌ఎగా గెలిచిన ఉత్తమ్ నల్గొండ ఎంపిగా పోటీ చేసి విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెంగ్మెంట్‌లకుగాను ఆరు సెగ్మెంట్‌లలో ఎంఎల్‌ఏ గెలవగా, ఒక్క సెంగ్మెంట్‌లో మాత్రమే బిఆర్‌ఎస్ విజయం సాధించింది. ఇదిలా వుంటే బిజెపి సైతం సంప్రదాయానికి భిన్నంగా హుజూర్‌నగర్ బిఆర్‌ఎస్ మాజీ ఎంఎల్‌ఏ శానంపూడి సైదిరెడ్డికి పార్టీ కండువా కప్పి నల్గొండ ఎంపి అభ్యర్థిగా ప్రకటించింది.ఈ అనూహ్య ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సైదిరెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో కాంగ్రెస్ సీనియర్ నేత, పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ ఎంపిగా ఎన్నియ్యారు. దీంతో ఆయన తన హుజూర్‌నగర్ ఎంఎల్‌ఏ సీటుకు రాజీనామా చేయడంతో వచ్చిన ఉప ఎన్నికలో అదే పార్టీ నుంచి ఉత్తమ్ సతీమణి పద్మావతి రెడ్డిని బరిలో నిలిపారు. అయితే గులాబీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దాదాపు 44 వేల మెజార్టీతో పద్మావతి రెడ్డిపై గెలుపొంది రికార్డు సృష్టించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థిగా ఓటమి చెందిన శానంపూడి సైదిరెడ్డిని బిజెపిలోకి ఆహ్వానించిన మరుచటిరోజే ఆయనకు నల్గొండ ఎంపి టికెట్ ప్రకటించారు. అయితే పార్టీ పెద్దల జోక్యంతో సైదిరెడ్డి పార్టీలోని అందరు నేతలను కలుపుకొని వెళ్ళడమే కాకుండా నల్గొండ మేనిఫెస్టోను రూపొందించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన గులాబీ పార్టీకి కీలకమైన పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయడానికి ముఖ్యమైన నాయకులందరూ ముఖం చాటేస్తున్నారు. కాగా, మాజీ ఎంఎల్‌ఏ కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డి ఎన్నికల బరిలో దిగేందుకు ముందుకు వచ్చారు. అంతకుముందు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా సొంత పార్టీ నేతలే తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆయన వెనక్కి తగ్గారు. తరువాత మాజీ ఎంఎల్‌సి తేరా చిన్నపరెడ్డి పేరు వినిపించినా లిక్కర్ కేసులో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అరెస్టు సహా ఇతర రాజకీయ పరిణామాలతో ఆయన ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ప్రస్తుతం తేరా చిన్నపరెడ్డి బిజెపి వైపు చూస్తున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే కంచర్ల కృష్ణారెడ్డిని నల్గొండ ఎంపి అభ్యర్థిగా గులాబీ అధినేత కెసిఆర్ ప్రకటించారు. 2022లో మునుగోడు ఉప ఎన్నికలో, ఆ తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు టికెట్ కోసం కంచర్ల కృష్ణా రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. అప్పటి రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఆయనకు టికెట్ దక్కలేదు. మొత్తానికి నల్గొండ పార్లమెంటు అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని ప్రకటించడంతో ఇకపై ముఖ్య కార్యకర్తల సమావేశాలు సహా నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలతో ముందుకెళ్ళాలని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి.

# తారెత్తిస్తున్న ఎండలు

## రాజకీయ నాయకులకు ముచ్చెమటలు

**హైదరాబాద్,ఏప్రిల్4:** ఎండలు తారెత్తిస్తున్నాయి. ఎన్నికల సమయం కావడంతో ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా భయపడుతున్నారు. ఈ ఎండాకాలం బయటపడేదెలా అని ఆలోచిస్తున్నారు. ప్రచారానికి వేకువ జామునే వెళుతున్నా మధ్యాహ్నం అయితే గానీ రరావడం కుదరడం లేదు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు మండు వేసవిని తలపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో పగటి ఉ ష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. వడగాడ్పుల తీవ్రత పెరిగింది. మరో నాలుగు రోజల పాటు ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతవారణ శాఖ అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 3గంటల వరకూ చిన్న పిల్లలు , వృద్దులు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచిస్తున్నారు. వ్యవసాయ రంగంలో ప్రత్యేకించి ఆరుబయట పంట పొలాల్లో పనిచేసే రైతులు, రైతు కూలీ లు తగిన జాగ్రత్తలు తీసుకోవలని హెచ్చరిస్తున్నారు. అధిక



ఉష్ణోగ్రతలు వేడిగాలుల కారణంగా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉం దని, వ్యవసాయ పనులు ఉదయం 11లోపు ముగించాలని, అదేవిధంగా తిరిగి సాయంత్రం మూడుతర్వాత కొనసాగించుకోవచ్చని సూచిస్తున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదయ్యాయి. నల్లగొండ జిల్లా నిడమనూర్‌లో అ త్యధికంగా 43.5డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైం ది. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన వాతవరణం నెలకొంది. టీక్యాతాండా, ధరూర్‌లో 43.4, పెబ్బేర్‌లో 43.3, నాంపల్లిలో 43.2, కొరటపల్లి, బుగ్గబావిగూడ, తిరుమలగిరి కేంద్రాల్లో 43.1,వడ్డేపల్లిలో 43,కోనైపల్లి ,ఇబ్రహింపట్నం, 42.9డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయిలో గాలులు దక్షిణ , ఆగ్నేయ దిశల నుంచి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల నాలుగు రో జుల్లో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2నుండి 3డిగ్రీల వరకూ పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రాగల 24గంటల్లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని ,ఉష్ణోగ్రతలు గరిష్టంగా 39డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.

# ముంబై ఇండియన్స్ జట్టులో చేరనున్న సూర్యకుమార్

హార్దిక్ పాండ్యా నాయకత్వంలోని ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 17వ సీజన్‌ను నిరాశాజనకంగా ప్రారంభించింది. ఆ జట్టు వరుసగా 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఐపీఎల్ 17 సీజన్ ప్రారంభానికి ముందు రోహిత్ స్థానంలో హార్దిక్‌ను కెప్టెన్‌గా నియమించారు. పాండ్యా నాయకత్వంలోనే ముంబై వరుసగా 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీంతో అభిమానులు హార్దిక్‌ను ట్రోల్ చేస్తున్నారు. ముంబైలో 2 గ్రూపులు ఏర్పడ్డాయంటూ ప్రచారం సాగుతోంది. కెప్టెన్‌ని మార్చాలన్న డిమాండ్ ఊపందుకుంది. ఇలా క్లిష్ట పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోన్న ముంబై ఇండియన్స్ కు, కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యాకు ఓ సంతోషకరమైన వార్త అందింది. అదేంటంటే వరల్డ్ టీ20 నంబర్ వన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఐపీఎల్ లో ఆడేందుకు ఏప్రిల్ 3 (బుధవారం) %చీజూ% నుండి గ్రీన్ సిగ్నల్ అందుకున్నాడు. సూర్యకుమార్ ఫిట్ గా ఉన్నారని ఎన్ సీఏ ప్రకటించింది. దీంతో ముంబై అభిమానులకు పెద్ద ఊరట లభించింది. ఇది మాత్రమే కాదు, సూర్యకుమార్ ఇప్పుడు ముంబై ఇండియన్స్‌లో ఎప్పుడు చేరతాడు? దీనికి సంబంధించిన సమాచారం కూడా వెలుగులోకి వచ్చింది. క్రిక్‌బజ్ ప్రకారం, ఏప్రిల్ 5న అంటే శుక్రవారమే సూర్య ముంబై జట్టులో జాయిన్ అవుతాడు. ముంబై తన నాలుగో మ్యాచ్‌ని ఏప్రిల్ 7న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌ను ముంబై తన సొంత మైదానంలో అంటే వాంఖడే స్టేడియంలో ఆడనుంది. సూర్యకుమార్‌కు వాంఖడే స్టేడియం కూడా సొంత మైదానం. కాబట్టి సూర్య తన సొంత గ్రౌండ్ లోనే రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. అలాగే, ఏప్రిల్ 7 (ఆదివారం) ఢిల్లీతో జరిగే మ్యాచ్ లో సూర్య బరిలోకి దిగనున్నాడు. హార్దిక్ పాండ్యా (కెప్టెన్), రోహిత్ శర్మ, టిమ్ డేవిడ్, ఇషాన్ కిషన్, విష్ణు వినోద్, నెహాల్ వధేరా, సూర్యకుమార్ యాదవ్, డెవాల్డ్ బ్రెవిస్, పీయూష్ చావ్లా, శ్రేయాస్ గోపాల్, అన్షుల్ కాంబోజ్, మహ్మద్ నబీ, షామ్స్ ములానీ, తిలాకియో షెపర్డ్, వర్మ, జస్ప్రీత్ బుమ్రా, గెరాల్డ్ కోయెట్జీ, కుమార్ కార్తికేయ, ఆకాష్ మధ్వల్, అర్జున్ టెండూల్కర్, నువాన్




తుషార, నమన్ ధీర్, శివాలిక్ శర్మ, ల్యూక్ వుడ్, క్వేనా మఫాకా.

# తప్పు మీద తప్పు చేస్తోన్న పంత్..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ మ్యాచ్‌లో కేకేఆర్ జట్టు అద్భుత విజయం సాధించింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 272 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 166 పరుగులకు ఆలౌటైంది. దీంతో కేకేఆర్ 106 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.ఇదిలా ఉంటే ఓటమి బాధలో ఉన్న ఢిల్లీ కెప్టెన్ కు భారీ షాక్ తగిలింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు పంత్‌కు రూ.24 లక్షల జరిమానా విధించారు. విశాఖపట్నంలోని వైఎస్ రాజశేఖర రెడ్డి స్టేడియంలో కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తొలుత బౌలింగ్ చేసింది. కానీ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బౌలింగ్ చేస్తున్నప్పుడు స్లో ఓవర్ రేట్ పొరపాటు కారణంగా నిర్ణీత సమయంలోగా మ్యాచ్‌ను ముగించలేదు. ఈ కారణంగా రిషబ్ పంత్ కు రూ.24 లక్షలు చెల్లించారు. జరిమానా విధించారు. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకున్న ఆటగాళ్లకు రూ.6 లక్షలు. లేదా మ్యాచ్ ఫీజులో 25% కోత పడనుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం ప్రతి జట్టు 20 ఓవర్లను 1 గంట 30 నిమిషాల్లో పూర్తి చేయాలి. ఎక్కువ సమయం తీసుకుంటే, ఒక ఫీల్డర్ ను బౌండరీ లైన్ నుండి తొలగిస్తారు. అలాగే ఈ తప్పు చేసిన జట్టు కెప్టెన్ కు 12 లక్షల రూపాయల జరిమానా విధిస్తారు. అదే తప్పును 2వ సారి పునరావృతం చేస్తే జట్టు సారథికి రూ.24 లక్షలు జరిమానా విధిస్తారు. ప్లేయింగ్ %శ×%లోని 10 మంది ఆటగాళ్లపై 6 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం విధిస్తారు. మూడోసారి ఇదే తప్పు పునరావృతమైతే జట్టు కెప్టెన్‌కు 30 లక్షల జరిమానాతో పాటు ఒక మ్యాచ్ నిషేధం ముప్పు పడుతుంది. అదే విధంగా ప్లేయింగ్ ఎలెవన్‌లో 10 మంది ఆటగాళ్లకు ఒక్కొక్కరికి రూ.12 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 50% జరిమానా విధిస్తారు. రిషబ్ పంత్ ఇప్పటికి రెండు సార్లు ఈ తప్పు చేసాడు. %జూఖ%తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా శిక్షకు గురైన ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ ఇప్పుడు %ఖఖ=%పై అదే తప్పును పునరావృతం చేశాడు. రాబోయే మ్యాచ్‌ల్లో ఈ తప్పిదానికి పాల్పడితే ఒక్క మ్యాచ్ నిషేధం తప్పదు. అందువల్ల ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తదుపరి మ్యాచ్‌లలో స్లో ఓవర్ రేట్ విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిందే.



# 272 స్కోర్ చేస్తామని అస్సలు అనుకోలేదు

ఇన్నింగ్స్ ప్రారంభం చూశాక తాము 220 పరుగుల వరకు చేస్తామనుకున్నామని, 272 స్కోర్ చేస్తామని మాత్రం అస్సలు ఊహించలేదని కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ రికార్డు (277) మిస్ అయినందుకు తమకు ఏమాత్రం బాధ లేదన్నాడు. యువ ఆటగాడు రఘువంశీ నిర్భయంగా ఆడాడని, యువ బౌలర్ హర్షిత్ రాణా గాయం పరిస్థితిపై తమకు ఇంకా తెలియదని శ్రేయస్ చెప్పాడు. బుధవారం విశాఖపట్నం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ 106 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ%ూ% 'ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అత్యధిక స్కోర్ రికార్డును అధిగమిస్తామనే ఆలోచన లేదు. మా ఇన్నింగ్స్ ప్రారంభం చూశాక 220 పరుగులు చేస్తామనుకున్నాం. అయితే 270 స్కోర్ చేస్తామనుకోలేదు. ఆ స్కోర్ సాధించడం చాలా




బాగుంది. అయితే భారీ స్కోరు రికార్డు మిస్ అయినందుకు ఏమాత్రం బాధ లేదు. పవర్ ప్లేలో దూకుడుగా ఆడటం ఎప్పుడూ రిస్కే. సునీల్ నరైన్ ప్రత్యర్థి బౌలింగ్‌పై రెచ్చిపోతే.. మా పని ఇంకా తేలికవుతుంది. యువ ఆటగాడు రఘువంశీ నిర్భయంగా ఆడేస్తాడు. పరిస్థితులకు తగ్గట్టుగా ఆడటం అతడి శైలి' అని చెప్పాడు.'భారీ లక్ష్యం నిర్దేశించినా.. ఓటమి భయం (బౌలింగ్ సరిగ్గా లేకపోతే) ఎవరికైనా ఉంటుంది. కానీ మా బౌలర్లు అద్భుతంగా రాణించారు. బాధ్యతగా ప్రత్యర్థిని కట్టడి చేసి మంచి విజయాన్ని అందించారు. యువ బౌలర్ హర్షిత్ రాణా గాయం గురించి వివరాలు ఇంకా తెలియదు. భుజాన్ని పట్టుకుని మైదానాన్ని వీడాడు. అతని గాయం గురించి తెలుసుకుంటాం. వైభవ్ అరోరా కీలక వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. వరుసగా మూడు విజయాలు రావడం ఆనందంగా ఉంది. ఈ విజయాలకు ఉప్పొంగిపోము. ఎందుకంటే ఐపీఎల్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు' అని శ్రేయస్ అయ్యర్ పేర్కొన్నాడు.

# టీ20 ప్రపంచకప్‌కు ముందు భారత్, బంగ్లాదేశ టీ 20 సిరీస్

ప్రస్తుతం భారత్‌లో ఐపీఎల్ 17వ సీజన్ జరుగుతోంది. మార్చి 22 నుంచి పోటీలు ప్రారంభమయ్యాయి. మే 26న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత వెస్టిండీస్, యూఎస్ఏల్లో టీ20 ప్రపంచకప్ టోర్నీని నిర్వహించనున్నారు. జూన్ 1 నుంచి టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఇంతలో, ఒక ప్రధాన అప్డేట్ బయటకు వచ్చింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రపంచకప్ కు ముందు టీ20 సిరీస్‌ని టీమిండియా ఆడనుంది. టీమ్ ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య టీ20 సిరీస్ జరగనుంది. అయితే అది పురుషుల జట్టు కాదు భారత మహిళల జట్టు. క్రికెట్ ప్రపంచంలో పురుషులతో పాటు మహిళల టీ20 ప్రపంచకప్ ఈ ఏడాది జరగనుంది. టీ20 మహిళల ప్రపంచకప్ బంగ్లాదేశ్‌లో జరగనుంది. ప్రపంచకప్‌కు సన్నద్ధమయ్యేందుకు టీమిండియా బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లనుంది. తాజాగా ఈ టీ20 సిరీస్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ మేరకు ఐసీసీ ట్వీట్ ద్వారా సమాచారం ఇచ్చింది. టీ20 ప్రపంచకప్ కు టీమిండియాకు ఈ సిరీస్ ప్రయోజనకరంగానూ ఉంటుంది. బంగ్లాదేశ్‌తో టీమ్ ఇండియా మహిళల టీ20 సిరీస్ ఏప్రిల్ 28 నుంచి మే 9 వరకు నిర్వహించనున్నరాఉ. టూర్‌కు 5 రోజుల ముందు అంటే ఏప్రిల్ 23న టీమ్ ఇండియా బంగ్లాదేశ్ చేరుకుంటుంది. మే 10న పర్యటన ముగించుకుని మహిళల జట్టు భారత్‌కు తిరిగి రానుంది.

బంగ్లాదేశ్ %జం% భారత్ టీ20 సిరీస్ షెడ్యూల్

మొదటి మ్యాచ్, 28 ఏప్రిల్,

రెండవ మ్యాచ్, 30 ఏప్రిల్,

మూడవ మ్యాచ్, మే2వ తేదీ,

నాలుగో మ్యాచ్, మే6వ తేదీ

ఐదవ మ్యాచ్, మే9వ తేదీల్లో జరుగుతాయి.

కాగా, గత బంగ్లాదేశ్ టూర్‌లో మహిళల జట్టు భారత్ సిరీస్ గెలవలేకపోయింది. ఆ తర్వాత టీమ్ ఇండియా సిరీస్‌ను సమం చేసింది. ఉమెన్స్ టీమ్ ఇండియా వర్సెస్ ఉమెన్స్ బంగ్లాదేశ్ మధ్య ఇప్పటి వరకు మొత్తం 13 టీ20 మ్యాచ్‌లు జరిగాయి. 13 మ్యాచుల్లో 11 మ్యాచ్‌ల్లో టీమ్ ఇండియా విజయం సాధించింది. బంగ్లాదేశ్ కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది.

# మయాంక్ యాదవ్ ధర మరీ అంత తక్కువా?



ఐపీఎల్ 2024 ప్రారంభమై 10 రోజులకు పైనే గడిచింది. అయితే ఈ 10 రోజుల్లో ఒకరి పేరు ఎక్కువగా చర్చనీయాంశమైంది. అదే మయాంక్ యాదవ్. ఈ లక్నో సూపర్ జెయింట్స్ ఆటగాడు తన మెరుపు బౌలింగ్‌తో సంచలనాలు సృష్టిస్తున్నాడు. వేగంతో పాటు కచ్చితత్వంతో పాటు బంతులు విసురుతూ బ్యాటర్లను బోల్తా కొట్టిస్తున్నాడు. ఇంతలా మెరుపులు మెరిపిస్తోన్న ఈ మయాంక్ యాదవ్ ను ఐపీఎల్ లో లక్నో ఎంతకు కొనుగోలు చేసిందో తెలుసా? జస్ట్ రూ.20లక్షలు మాత్రమే. పంజాబ్ కింగ్స్‌పై అరంగేట్రం చేసిన మయాంక్ తన సూపర్ స్పెల్ తో అందరి నోళ్లను ఆపేశాడు. ముఖ్యంగా 155.8 కిలోమీటర్ల వేగంతో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్ ధావన్‌ను బౌల్డ్ చేసిన తీరు హైలెట్ గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు మయాంక్. ఇక రెండో మ్యాచ్ లోనూ గంటకు 156.7 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసి కొత్త రికార్డు నెలకొల్పాడు . ఈ మ్యాచ్ లో 4 ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడీ స్పీడ్ గన్. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా గెలుచుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో రెండు ఓపెనింగ్ మ్యాచ్‌ల్లోనూ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్న తొలి ఆటగాడు మయాంక్ కావడం విశేషం. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడు మిచెల్ స్టార్క్. ఐపీఎల్ 2024 వేలంలో అతడిని కోల్‌కతా నైట్ రైడర్స్ రూ. 24.70 కోట్లకు కొనుగోలు చేసింది. అతను ఐపీఎల్ 2024లో ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు ఆడాడు. 2 వికెట్లు మాత్రమే తీశాడు. మొదటి రెండు మ్యాచుల్లో 47, 53 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఐపీఎల్‌లో మయాంక్ యాదవ్ జీతం మిచెల్ స్టార్క్ కంటే 123 రెట్లు తక్కువ.

# కోల్‌కతా బ్యాటర్లు కనికరం లేకుండా ఆడారు

## ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్




కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్లు కనికరం లేకుండా ఆడారని ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ అన్నాడు. ఇలాంటి ఆటతీరు ఆమోదయోగ్యం కాదన్నాడు. ఢిల్లీ బౌలర్లు భారీగా పరుగులు సమర్పించారని, తొలి అర్ధభాగం ఆటను చూస్తే తనకు సిగ్గేసిందని తెలిపాడు. కోల్‌కతా మ్యాచ్‌లో చాలా పొరపాట్లను చేశామని, తర్వాత మ్యాచ్ నాటికి సమస్యలను పరిష్కరించుకుని బరిలోకి దిగాల్సి ఉందని పాంటింగ్ పేర్కొన్నాడు. బుధవారం విశాఖలో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా 272 పరుగుల భారీ స్కోరు చేయగా.. ఛేదనలో ఢిల్లీ 17.2 ఓవర్లలో 166 పరుగులకే ఆలౌటైంది. ఢిల్లీ 106 పరుగుల తేడాతో పరాజయంపాలైంది. మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రికీ పాంటింగ్ మాట్లాడుతూ%ూ% 'మ్యాచ్‌లో తొలి అర్ధభాగం మా ఆటను చూస్తే నాకే సిగ్గేసింది. బౌలర్లు భారీగా పరుగులు ఇచ్చారు. దీంతో 20 ఓవర్లు వేయడానికి దాదాపుగా 2 గంటల సమయం పట్టింది. మేం 2 ఓవర్లు వెనుకబడిపోయాం. దాంతో చివరి రెండు ఓవర్లను సర్కిల్ ఆవల కేవలం నలుగురు ఫీల్డర్లతోనే బౌలింగ్ చేయాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో మేం చాలా పొరపాట్లను చేశాం. తర్వాత మ్యాచ్ నాటికి వాటిని పరిష్కరించుకుని బరిలోకి దిగుతాం. లేదంటే టోర్నీలో మరింత వెనుకబడిపోవాల్సి ఉంటుంది' అని అన్నాడు.'పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో కోల్‌కతా బ్యాటర్లు రెచ్చిపోయారు. ఏమాత్రం కనికరం లేకుండా ఆడారు. పవర్ ప్లేలోనే 88 పరుగులు రావడంతో మేం వెనకపడిపోయాం. ఛేదనలో పోరాడే అవకాశం మాకు లేకుండా పోయింది. ఈ ఓటమి మమ్మల్ని నిరాశ పరిచింది. రిషబ్ పంత్ బాగా ఆడడం సంతోషకర మైన విషయం. అభిమానుల అంచనాలను పంత్ అందుకున్నాడు. ఇప్పటివరకు పంత్ ఫిజియోను పిలిచిన దాఖలాలు లేవు. క్రీజ్‌లోనూ, స్టంప్స్ వెనుక ఎలాంటి ఇబ్బంది లేకుండా యాక్టివ్‌గా ఉన్నాడు. టోర్నీలో మరింత బాగా ఆడతాడు' అని రికీ పాంటింగ్ ధీమా వ్యక్తం చేశాడు.

# క్రికెటర్లు ఒత్తిడికి లోనవుతుండటమే ఆర్‌సీబీ టైటిల్ కరవు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభమైనప్పటి నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీ ఆడుతున్నా.. ఇప్పటివరకు ఒక్క టైటిల్ కూడా సాధించలేదు. విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్, గ్లెన్ మాక్స్‌వెల్, డానియెల్ వెటోరి.. లాంటి అంతర్జాతీయ స్టార్లు జట్టులో ఉన్నా ఆర్‌సీబీ కప్ గెలవలేకపోయింది. అయితే ఆర్‌సీబీ ఇంకా టైటిల్ గెలవలేకపోవడానికి కారణం ఈ స్టార్ క్రికెటర్లే అని భారత మాజీ ఆటగాడు అంబటి రాయుడు పేర్కొన్నాడు. భారీ మొత్తాలు తీసుకుంటున్న అంతర్జాతీయ క్రికెటర్లు ఒత్తిడికి లోనవుతుండటమే ఆర్‌సీబీ టైటిల్ కరవుకు కారణమని తెలిపాడు. స్టార్ స్పోర్ట్స్ షో 'క్రికెట్ లైవ్'లో అంబటి రాయుడు మాట్లాడుతూ%ూ% 'రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లు ఎప్పుడూ కూడా ఎక్కువ పరుగులు ఇస్తారు. ఇక బ్యాటింగ్ విభాగం సరైన ప్రదర్శన చేయదు. ఒత్తిడి సమయాల్లో బ్యాటింగ్ చేస్తున్న వాళ్లంతా భారత యువ బ్యాటర్లే. ఇటీవల దినేష్ కార్తీక్ ఆ భారం మోస్తున్నాడు. ఒత్తిడిని ఎదుర్కోవాల్సిన అంతర్జాతీయ స్టార్ ఆటగాళ్లు ఎక్కడ?. క్లిష్ట పరిస్థితులలో అందరూ డ్రెస్సింగ్ రూమ్‌లో ఉంటారు. 16 ఏళ్లుగా ఇదే జరుగుతోంది' అని అన్నాడు. 'తీవ్ర ఒత్తిడి ఉన్నప్పుడు స్టార్ ఆటగాళ్లు ఎప్పుడూ క్రీజులో నిలబడరు. యువ ఆటగాళ్లంతా బ్యాటింగ్ ఆర్డర్‌లో దిగువన వస్తున్నారు. స్టార్ బ్యాటర్లంతా టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తున్నారు. కఠిన సమయాల్లో క్రీజులో సీనియర్లు ఎవరూ ఉండరు. ఇలాంటి జట్టు ఎప్పటికీ టైటిల్ గెలవదు. ఐపీఎల్‌లో బెంగళూరు టైటిల్ విజేతగా నిలవకపోవడానికి కారణం ఇదే' అని అంబటి రాయుడు వివరించాడు. ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున రాయుడు ఐపీఎల్ టైటిళ్లు సాధించిన సంగతి తెలిసిందే.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com